

9లో

## ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 15, మార్చి 2026 16 పేజీలు


# సరే..మీ కొడుకుని చంపేసుకోండి !

## తల్లితండ్రుల విజ్ఞప్తిని అంగీకరించిన సుప్రీంకోర్టు



నాల్గో అంతస్థు నుంచి ప్రమాదవశాత్తూ కిందపడి జీవచ్ఛవంలా ఏదో పేరుకి మాత్రమే బతికుండి.. నరకయాతన పడుతున్న తమ కన్నకొడుకిని స్వచ్ఛందంగా చంపేసుకునేందుకు బాధిత తలిదండ్రులు పెట్టుకున్న ఓ పిటిషన్ని భారత అత్యున్నత న్యాయస్థానం ఆమో దించింది. "సరే మీ బిడ్డని చంపేసుకోండి" అంటూ ద్విసభ్య ధర్మాసనం ఇటీవలే ఇచ్చిన ఆ తీర్పు ప్రపంచవ్యాప్త సంచలనమైంది. ప్రతీ కుటుంబాన్నీ బాధపెట్టే ఈ సంఘటనకు సంబంధించిన నేపథ్యమిలా ఉన్నది.

ప్రభాతవార్త ప్రతినిధి,
మహబూబాబాద్

- "పాసివ్ ఇతోనేషియా" ప్రక్రియ ద్వారా స్వచ్ఛంద మరణం
- గడచిన 13 ఏళ్ళుగా జీవచ్ఛవంలా హరీష్‌రాణా
- ఆ నరకాన్ని చూడలేక అల్లాడిపోయిన కుటుంబానికి ఊరట
- దేశ చరిత్రలోనే విషాద సన్నివేశం.. తీర్పు సందర్భంగా న్యాయమూర్తుల కంట తడి

2లో

## రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు కాటారం విద్యార్థుల ఎంపిక

### రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ బరిలో చరణ్, శివబాలాజీ

కాటారం, మార్చి 14, ప్రభాతవార్త

హైదరాబాద్‌లోని చింతల్ బస్తీలో ఈనెల 13 నుండి 15 వరకు నిర్వహిస్తున్న సీనియర్ మెన్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కాటారం ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఎల్. చరణ్, ఎమ్. శివబాలాజీ రాష్ట్రస్థాయిలో ఆడే అవకాశాన్ని దక్కించుకున్నారు. వీరితో పాటు కరీంనగర్ జిల్లా జట్టు కోచ్‌గా మూల వెంకటేష్ వ్యవహరిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం ప్రకటించింది. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎమ్. వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ బలరాం ప్రత్యేకంగా అభినందించారు.


16లో


9లో

## జిల్లాలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ వేడుకలు

పాల్గొన్న జనసేన నాయకులు

హాస్పటల్లో.. రోగులకు పండ్లు పంపిణి




# బావిలో పూడిక తీయడంలో ఘోరం

## క్రేన్ వైర్ తెగి ముగ్గురు కూలీలు మృతి
## మరొకరికి తీవ్ర గాయాలు

మొగుళ్లపల్లి, ప్రభాత వార్త: మొగుల్లపల్లి మండలంలో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ బావిలో పూడిక తీయడంలో ఉపయోగిస్తున్న క్రేన్ వైర్ తెగిపోవడంతో ముగ్గురు కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు.మండలంలోని కొరికిశాల గ్రామంలో జరిగిన ఈ ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన సుకినే దేవారావు (48), బండారి అభిలాష్ (16), పిడిసిల్ల గ్రామానికి చెందిన పైడయ్య (53) స్పాట్లోనే ప్రాణాలు కోల్పోయారు.

2లో

# సరే..మీ కొడుకుని చంపేసుకోండి !

## తలితండ్రుల విజ్ఞప్తిని అంగీకరించిన సుప్రీంకోర్ట్

## "పాసివ్ ఇతోనేషియా" ప్రక్రియ ద్వారా స్వచ్ఛంద మరణం

## గడచిన 13 ఏళ్ళుగా జీవచ్ఛవంలా హరీష్‌రాణా

## ఆ నరకాన్ని చూడలేక అల్లాడిపోయిన కుటుంబానికి ఊరట

## దేశ చరిత్రలోనే విషాద సన్నివేశం

## తీర్పు సందర్భంగా న్యాయమూర్తుల కంట తడి

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : నాల్గో అంతస్థు నుంచి ప్రమాదవశాత్తూ కిందపడి జీవచ్ఛవంలా ఏదో పేరుకి మాత్రమే బతికుండి.. నరకయాతన పడుతున్న తమ కన్నకొడుకిని స్వచ్ఛందంగా చంపేసుకునేందుకు బాధిత తలిదండ్రులు పెట్టుకున్న ఓ పిటిషన్ని భారత అత్యున్నత న్యాయస్థానం ఆమోదించింది. "సరే మీ బిడ్డని చంపేసుకోండి" అంటూ ద్విసభ్య ధర్మాసనం ఇటీవలే ఇచ్చిన ఆ తీర్పు ప్రపంచవ్యాప్త సంచలనమైంది. ప్రతీ కుటుంబాన్నీ బాధపెట్టే ఈ సంఘటనకు సంబంధించిన నేపధ్యమిలా ఉన్నది.

### పాసివ్ ఇతొనేషియాతో కారుణ్యమరణం

హరీష్‌రాణా అనే 19 ఏళ్ళ యువకుడు చండీఘర్‌లోని తన హాస్టల్ భవనం 4వ అంతస్థునుంచి 13 ఏళ్ళ క్రితం కిందపడగా బ్రెయిన్‌డెడ్ అయింది. ఈ 13 ఏళ్లపాటు జీవచ్ఛవంలా పేరుకుమాత్రమే బతికున్నాడు. ఇప్పుడతని వయస్సు 32 సంవత్సరాలు. ఈరోజు దాకా రాణాకు వైద్యులు పైపుల ద్వారా కృత్రిమ శ్వాస ద్రవ పదార్థాలను మాత్రమే అందిస్తూ ఊపిరిని అలా నిలబెట్టి ఉంచారు. ఈ హృదయవిదారక సన్నివేశాన్ని చూడలేని తలితండ్రులూ రోజూ ఏడ్వడం తప్ప ఏమీ చేయలేని దుస్థితి. దీంతో వీరు సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. తమ కుమారునికి "కారుణ్యమరణం" ప్రసాదించమని. సుదీర్ఘ వాదోపవాదాలు విన్న జస్టిస్ జెబి పరీద్‌వాలా, జస్టిస్ కెవి విశ్వనాధన్‌ల ద్విసభ్య ధర్మాసనం ఈమధ్యనే తీర్పు చెప్పింది. పాసివ్‌ఇతొనేషియా ప్రక్రియ ద్వారా కృత్రిమ శ్వాస అలానే ఆర్టిఫిషియల్ న్యూట్రిషన్ సప్లయ్‌ని ఆపేసి స్వచ్ఛంద మరణం అమలుచేసుకోవచ్చని వారు తీర్పు చెప్పారు. ఈ సందర్భంగా ఆ ఇద్దరు గౌరవ న్యాయమూర్తులు కంట తడి పెట్టుకున్నట్లు ప్రముఖ జాతీయ వార్తా పత్రికలు రిపోర్ట్ చేశాయి. పాసివ్ ఇతొనేషియా అంటే వైద్య పరిభాషలో మనిషి కేవలం బయొలాజిల్ లివింగ్ గా ఉండి.,ఎటువంటి ఇతర స్పందనలు లేకుండా జీవచ్ఛవంలా ఉంటే.,తను కేవలం వైద్యులు అందించే కృత్రిమ శ్వాస, కృత్రిమ ఆహారం ద్వారా మాత్రమే బతికున్నట్లుగా చెప్పబడుతుంటే ఇటువంటి సందర్భాల్లో వైద్యుల పర్యవేక్షణలో ఈ రెంటినీ విత్‌డ్రా చేసి ఆ శరీరానికి మరణాన్ని సమకూర్చి పుణ్యం కట్టుకోవడమన్నమాట. ఇదే పద్ధతిలో హరీష్‌కి ఈలోకం నుంచి విముక్తి కలిగించమని న్యాయస్థానం ఆదేశించింది. నిజానికి 2018 సంవత్సరంలోనే పార్లమెంట్ చేసిన ప్రతిపాదనలకు ఇది అమలు అన్నమాట.

### పిటిషన్ ఎందుకు వేయాల్సి వచ్చింది

ఇలాంటి ఎన్నో సందర్భాల్లో తలితండ్రులు వైద్యులు కలిసి ఓ మాట అనుకుని ట్రీట్‌మెంట్ విత్‌డ్రా చేసి, సింపుల్‌గా ప్రాణాలు తీసేయడం చూస్తుంటాం కదా..ఆ మాత్రం దానికి కోర్టు అనుమతి దేనికీ అనే సందేహాలు మనందరికీ కలుగుతాయి. దానికీ కారణముంది. ఎవరూ తమ పిల్లల ప్రాణాలు తీసేయమని వైద్యులను కోరరు. అంతేకాదు ఏమో..ఏదైనా అద్భుతం జరిగి ప్రాణం లేచివస్తుందేమో అనే దింపుడు కళ్ళం ఆశ మనిషికి సర్వసాధారణం. పైగా మన భారతీయ సంస్కృతిలో ఇలాంటి నమ్మకాలు ఉంటాయి. ఐతే హరీష్‌రాణా విషయంలో వాళ్ల తలితండ్రులు ఆలోచించింది ఒక్కటే. ఈ దేశ చట్టాలను గౌరవించాలని, తమంతట తాముగా ఓ జీవిని చంపేయండని కోరే హక్కు తమకు లేదని, అందువల్ల ఉన్న హృదయవిదారక విషయాన్ని న్యాయస్థానం ముందుంచి చట్టం అనుమతితోనే ముందుకు వెళ్ళాలని అనుకున్నారు. అందుకనే కోర్టు తీర్పుద్వారా తమ బిడ్డని చేజేతులా చంపేసుకోవడానికి పిటిషన్ వేశారు. నిజంగా ఎంత బాధాకరం. పగవాళ్ళకి కూడా ఇలాంటి పరిస్థితి రాకూడదు కదా.



## ఇంటి పన్నుల వసూళ్లలో.. 100శాతం పూర్తి చేసి..

# రాష్ట్రంలో జమ్మికుంట మున్సిపాలిటీకి మొదటి స్థానం

### ◗కమిషనర్‌ను అభినందించిన మున్సిపల్ చైర్మన్..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో 133 మున్సిపాలిటీలలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ శుక్రవారం నాటికి ఆస్తిపన్నుల వసూళ్లలో నూటికి నూరు శాతం పన్నులు వసూలు చేసి రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలిచినట్లు జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, మేనేజర్ రాజిరెడ్డిలు తెలిపారు. రాష్ట్రంలోనే పెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంట పట్టణంలో అన్ని రకాల ఆస్తిపన్నులు 2025-26 సంవత్సరానికి గాను నూటికి నూరు శాతం వసూలు చేయడానికి ఈ నెల 31వరకు అవకాశం ఉన్నప్పటికి మున్సిపల్ సిబ్బంది సహకారంతో వందశాతం పన్నులు వసూలు చేసి రాష్ట్రంలోనే మొదటివరసలో నిలవడం ఇది రెండోవ సారి. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డులలో అన్ని వర్గాల ప్రజలకు కనీస మౌళిక సదుపాయాలు కల్పించడంలో మున్సిపాలిటీ పాలకవర్గం, అన్ని స్థాయిలలోని సిబ్బంది ప్రణాళిక బద్దంగా సక్రమమైన మానిటరింగ్‌తో సమిష్టిగా అందరు కృషిచేసి నూటికి నూరు శాతం పన్నులు వసూలు చేసినట్లు కమీషనర్ అయాజ్ వెల్లడించారు. ఇటీవల కొత్తగా మున్సిపాలిటీ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలలో జమ్మికుంట మున్సిపాలిటీ మొదటిస్థానంలో నిలవడం తనకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. నూరు శాతం పన్నుల వసూళ్లు చేసిన మున్సిపల్ సిబ్బందికి చైర్మన్ పేరు పేరున అందరికి ధన్యావాదాలు తెలిపారు. మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ లాంటి ప్రభుత్వ బాధ్యత గల ఉద్యోగి జమ్మికుంట మున్సిపాలిటీలో ఉండడం పట్టణ ప్రజల అదృష్టమన్నారు. సంవత్సరం పొడవున కమీషనర్ మహ్మద్ అయాజ్ తన వృత్తి నిబద్దదతను సామాజిక బాధ్యతగా స్వీకరించి, ప్రజలకు పట్టణంలో కావాల్సిన వసతులు, వార్డులలో సంబంధించిన అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు చేసుకుంటూ ప్రజల మన్నలను పొందడం వల్లనే ఇలాంటి గొప్ప కార్యాలు సఫలీకృతమవుతాయని అందులో భాగంగానే మున్సిపల్ సిబ్బంది అన్ని విధాల సహకరించడం వల్ల అనుకున్న లక్ష్యాన్ని సాధించడం జరిగిందని చైర్మన్ ప్రశాంత్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్‌కు పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. జమ్మికుంట మున్సిపల్ అభివృద్ధిలో పాలు పంచుకున్న మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు పట్టణ ప్రజలకు, పురప్రముఖులకు, మీడియా మిత్రులకు అందరికి ఈ సందర్భంగా చైర్మన్ ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ వికాస్, జెఎఓ రాజశేఖర్‌రెడ్డి, ఆర్ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఒల్లాల వాణిలతో పాటు పలువురు వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సి.ఐ.టి.యు నేతలు శనివారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావుకు వినతిపత్రం సమర్పించారు. పంచాయతీ నిధుల ద్వారానే వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తుందని, దీనిని రద్దు చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిపెల్లి రవీందర్, ఎం.డి. ఖాజా డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, 2వ పి.ఆర్.సి అమలు చేయాలని కోరారు. బిల్ కలెక్టర్లకు, కారోబార్లకు ప్రత్యేక హోదా కల్పించాలని, బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సర్పంచుల వేధింపుల నుండి కార్మికులకు రక్షణ కల్పించాలని, ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇరుగురాల లచ్చయ్య, రెడ్డిమల్ల నగేష్, జంగపల్లి నరేష్, తీట్ల శ్రీనివాస్, నాయకులు దేవయ్య, ప్రేమ్ కుమార్, చిరంజీవి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# బావిలో పూడిక తీయడంలో ఘోరం

## క్రేన్ వైర్ తెగి ముగ్గురు కూలీలు మృతి

## మరొకరికి తీవ్ర గాయాలు

**మొగుళ్లపల్లి, మార్చి14 , ప్రభాత వార్త:** మొగుల్లపల్లి మండలంలో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ బావిలో పూడిక తీయడంలో ఉపయోగిస్తున్న క్రేన్ వైర్ తెగిపోవడంతో ముగ్గురు కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు.మండలంలోని కొరికిశాల గ్రామంలో జరిగిన ఈ ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన సుకినే దేవారావు (48), బండారి అభిలాష్ (16), పిడిసిల్ల గ్రామానికి చెందిన పైడయ్య (53) స్పాట్లోనే ప్రాణాలు కోల్పోయారు. మరో కూలీ సుకినే మోహన్రావు తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బావిలో పూడిక తీస్తుండగా క్రేన్కు అమర్చిన వైర్ ఒక్కసారిగా తెగిపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్ర లో బండి

## పలకరిస్తూ... పాదయాత్ర చేస్తూ...

## అడుగడుగునా ప్రజల బ్రహ్మరథం

## శ్రీరామ్,,, జై భజరంగ్ బలి హోరు

## అంజన్న ఆలయానికి ఆలస్యంగా చేరుకున్న బండి సైన్యం

## 8,30 కే ఆలయం మూసివేత

## అంజన్న ఆశీర్వాదానికి ఆలయం ముందు దర్శనం

మల్యాల/ప్రభాతవార్త

కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేపట్టిన కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్ర కుఅడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు, ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న ఆశీర్వాదం తీసుకునేందుకు కరీంనగర్ మహాశక్తి ఆలయం నుండి ఉదయం బయలుదేరిన బండి కాషాయ సైన్యం జైశ్రీరామ్,,,, జై భజరంగ్ బలి డీజే పాటలు, జెండాలు చేత పట్టుకుని శనివారం రాత్రి 9 30 కి ఆలస్యంగా పాదయాత్ర కొండగట్టుకు చేరింది, గ్రామపంచాయతీ ,మున్సిపల్ ఎన్నికల సందర్భంగా విజయం సాధించాలని బండి సంజయ్ కొండగట్టు అంజన్న కు మొక్కు చెల్లించుకొని ఆశీర్వాదం తీసుకునేందుకు గానుగెలిచిన ప్రజాప్రతినిధులతో పార్టీ శ్రేణులతో చేపట్టిన ఈ కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్రకు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు, దారి పొడవునా పార్టీ శ్రేణులు, ప్రజలు మంగళ హారతులతో స్వాగతాలు పలికారు, అంతేకాకుండా, మార్గ మధ్యలో బస్సులో ప్రయాణిస్తున్న ప్రజలు యాత్రలో ఉన్న బండి సంజయ్ కి అభివాదం చేయగా ఆయన నేరుగా వారి చేతిలో చేయి కలుపుతూ యాత్ర కొనసాగించారు, యాత్రలో సంజయ్ కుమార్ కేవలం వైట్ సాక్స్ వేసుకొని పాదయాత్రలో పాల్గొనగా, ఆయనను అనుసరిస్తూ అడుగులో అడుగు వేస్తూ, పార్టీ శ్రేణులు ఉత్సాహంగా యాత్ర నిర్వహించారు, కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సుల కోసం బయలుదేరిన బండి సైన్యం కరీంనగర్ నుండి కొండగట్టు వరకు సుమారు 40 కిలోమీటర్లు కాలినడకన బయలుదేరి ఉత్సాహంగా పాల్గొన్నారు, యాత్ర సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి బిజెపి నాయకులు కూడా పాల్గొని బండి సంజయ్ తో కలిసి పాదయాత్ర నిర్వహించగా ఇదే సందర్భంలో ఆయనను కలుస్తూ సన్మానాలతో ఫోటోలు దిగడం పలకరింపులతో పాదయాత్ర కొనసాగించారు, దీంతో కొండగట్టు ఆలయానికి చేరుకునే షెడ్యూల్ మారిపోయింది, దీనివల్ల అనుకున్న సమయానికి నాలుగు గంటల ఆలస్యంగా కొండగట్టుకు యాత్ర చేరుకుంది, దీంతో కొండగట్టులో ఆలయం 8:30 కి మూసి వేయగా, గంట ఆలస్యంగా చేరుకున్న బండి ఆలయం ముందు దర్శనం చేసుకుని పూజలు చేసుకున్నారు, కాగా, ఈ యాత్రలో హనుమాన్ చాలీసా పాటలతో చీకటి పడిన కూడా ఆధ్యాత్మిక తో ఉత్సాహంగా అంజన్న ఆలయం వైపు పాదయాత్ర సాగింది, దీంతో కొండగట్టు ఆలయ పరిసరాలన్నీ కాషాయ మయమయ్యాయి,





## ప్రశాంతంగా ప్రారంభమైన పదోతరగతి పరీక్షలు

**నల్లబెల్లి, మార్చి 14, ప్రభాతవార్త**

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని రెండు పరీక్షా కేంద్రాలను సంబంధిత విద్యాశాఖ ఏర్పాటు చేయగా 376 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 194మంది బాలురు, 182మంది బాలికలు ఉన్నట్లు మండల విద్యాశాఖాధికారి అనురాధ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో 130మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా కారుణ్య జ్యోతి హైస్కూల్లో 240మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తంగా మొదటి రోజు పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ రెండు పరీక్షా కేంద్రాలలో డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, సూపరిండెంట్లు వసంత, జయ, కుమారస్వామి, ఉమామహేశ్వర్లు విధులు నిర్వహించారు.

**-పోలీసు ప్రహారా మధ్య పరీక్షలు....**

మండల కేంద్రంలో జరుగుతున్న పదో తరగతి పరీక్షా కేంద్రాల ప్రాంతాల్లో పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ఉన్నతాధికారుల ఆదేశానుసారం 144 సెక్షన్ను అమలు చేసినట్లు ఎస్ఐ వి.గోవర్ధన్ పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో గుంపులు, గుంపులుగా జనం ఉన్నట్లయితే వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు సహకరించాలని ఆయన మండల ప్రజలను కోరారు.



## వివాహ వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**చెన్నారావుపేట, మారి 14, ప్రభాతవార్త**

చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. చెన్నారావుపేట మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ దొంతి సులోచన శ్రీనివాస్ దంపతుల కుమారుడు కార్తీక్ సాయి రచన, పాపయ్యపేట గ్రామానికి చెందిన మొర్రి పుష్ప వీరస్వామిల పుత్రుడు సునీల్ సహస్ర, పత్తినాయక్ తండా గ్రామానికి చెందిన బానోత్ రజిత రమేష్ల కూతురు హన్సిక వెంకటేష్, ఉప్పరపెల్లి గ్రామానికి చెందిన గుళ్లపెల్లి సునీత రమేష్ కుమారుడు విష్ణువర్ధన్ గౌడ్ అంకిత వివాహ వేడుకలు జరుగగా ఇందులో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు సిద్ధన రమేష్ నూతన దంపతులను ఆశీర్వదించారు. వీరి వెంట నర్సంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ సర్పంచ్ తప్పేట రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉపసర్పంచ్ బండి హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు వట్టే తిరుపతి రెడ్డి, ఉప్పరి కొమురయ్య, బానోత్ రవి, మాజీ సర్పంచ్ స్వామి నాయక్, సీనియర్ నాయకులు అంధె వెంకటేశ్వర్లు, కుందే కుమారస్వామి, కంచె ప్రభాకర్, మజ్జిగ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



# తూము ఏర్పాట్ల పనులు ప్రారంభం

**దుగ్గొండి, మార్చి 14, ప్రభాతవార్త**

డిబిఎం38, 14ఎల్ ఎస్ఆర్ఎస్పీ మెయిన్ కెనాల్ వద్ద తూము ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డితో కలిసి దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్ ఈ పనులను జేసీబీ ద్వారా ప్రారంభించారు. రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే మాధవరెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని తూము ఏర్పాటు చేయించారని, ఈ తూము ఏర్పాటుతో సుమారు 300 ఎకరాల వ్యవసాయ భూమికి రెండు పంటలకు సాగునీరు అందనున్నట్లు వారు తెలిపారు. తూము ఏర్పాటైతే రైతులకు ఎంతో ఉపయోగం కలుగుతుందని, వ్యవసాయ ఉత్పత్తి కూడా పెరుగుతుందని తెలిపారు. ఎన్నో ఏళ్ల తమ సాగునీటి కల నెరవేరుతున్న సందర్భంగా స్థానిక రైతులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి సర్పంచ్ బూర రాధిక హేమచందర్, రేకంపల్లి సర్పంచ్ కొల్లూరి సుజాత సుమంత్, రేకంపల్లి క్లస్టర్ ఇంచార్జ్ ఒలిగే నర్సింగరావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి మహబూబ్ పాషా, వార్డు మెంబర్ గుండెబోయిన కిషోర్, వెండి సూరయ్య, కొనుకటి లింగమూర్తి, సకినాల నరేష్, కొలిపాక కుమారస్వామి, గుండెబోయిన రమేష్, కొనుకటి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్య బాధితున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

**నెక్కొండ, మార్చి 14, ప్రభాతవార్త**

మండలంలోని అమీన్పేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వల్లే రాములు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా రాములు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, చెన్నరావుపేట మాజీ ఎంపీపీ జక్క అశోక్, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్, చెన్నరావు మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ దొనేకనా సారంగపాణి, బొల్లెబోయిన విరస్వామి, కటుకూరి నరేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దేవానబోయిన విరభద్రం, కారింగుల సురేష్, గై శోభన్ బాబు, చిలుపూరి ఎల్లయ్య, కాడబోయిన కుమార్, వల్లే ఒడెలు, మునుకుంట్ల యాకునారాయణ, వల్లే సింహాద్రి, శ్రవణ్, అభి, తిప్పని సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

**నెక్కొండ, మార్చి 14, ప్రభాతవార్త**

నెక్కొండ మండలంలోని అమీన్పేట గ్రామ ఉపసర్పంచ్ చిలుపూరి దయాకర్ చెల్లి మౌనిక శ్రీకాంత్ల వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సుఖశాంతులతో సుదీర్ఘంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు



సంగని సూరయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, చెన్నరావుపేట మాజీ ఎంపీపీ జక్క అశోక్, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్, చెన్నరావు మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ దొనేకనా సారంగపాణి, బొల్లెబోయిన విరస్వామి, కటుకూరి నరేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దేవానబోయిన విరభద్రం, కారింగుల సురేష్, గై శోభన్ బాబు, చిలుపూరి ఎల్లయ్య, కాడబోయిన కుమార్, వల్లే ఒడెలు, మునుకుంట్ల యాకునారాయణ, వల్లే సింహాద్రి, శ్రవణ్, అభి, తిప్పని సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గద్దర్ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



**చెన్నారావుపేట, మార్చి 14, ప్రభాతవార్త**

గద్దర్ అవార్డు గ్రహీత నిర్మాత, డైరెక్టర్ ఊడ్గుల వేణును బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఊడ్గుల వేణు నిర్మించిన రాజు వెడ్స్ రాంబాయి చిత్రం ఉత్తమ చిత్రం అవార్డుకు ఎంపికైంది. అలాగే ఈ చిత్రానికి ఉత్తమ డైరెక్టర్గా సాయిలు, ఉత్తమ నేపథ్య గాయకుడిగా అనురాగ్, ఉత్తమ యాక్టర్గా చైతు జొన్నల గడ్డలు ఎంపికై అవార్డులు అందుకున్నారు. ఈ మేరకు బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో హైదరాబాద్కు వెళ్లి డైరెక్టర్ వేణును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గద్దర్ అవార్డు రావడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేసి వేణును శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన సామాన్య వ్యక్తి ఇలా చిత్ర పరిశ్రమలో అంచెలంచెలుగా రాష్ట్ర స్థాయికి ఎదిగాడన్నారు. గ్రామీణ నేపథ్య అంశాలు చూపించిన ఈ చిత్రం ఎంతో విజయాన్ని సాధించిందన్నారు. రానున్న రోజుల్లో వేణు నిర్మాతగా డైరెక్టర్గా మరిన్ని విజయాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దుండి అశోక్, పోలెపాక రాజు, బోనాల రమేష్, పంతంగి భాస్కర్, వెల్దండి మధు, పులి రంజిత్, రాచర్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రంజిత్రెడ్డి



**నెక్కొండ, మార్చి 14, ప్రభాతవార్త**

మండలం సూరిపల్లి గ్రామ వాస్తవ్యులు రాచకొండ మాదవి వెంకన్న చారిల పుత్రిక తేజస్వి దర్మేంద్ర చారిల వివాహ వేడుకకి టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, సూరిపల్లి మాజీ పీఏసీఎస్ చైర్మన్ గంట దామోదర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్, చల్లా శ్రీపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో వంద శాతం విద్యార్థుల హాజరు

**చెన్నారావుపేట, మార్చి 14, ప్రభాతవార్త**



శనివారం నుండి మొదలైన పదో తరగతి వార్షిక పరీక్షల్లో మండలంలో వంద శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు ఇంచార్జి ఎంఈవో పాపమ్మ తెలిపారు. మండలంలోని అమీనాబాద్ మాడల్ పాఠశాల కేంద్రంలో 270 మంది చెన్నారావుపేట హైస్కూల్లో 170మంది కలిపి మొత్తం 448మంది విద్యార్థులు హాజరు కావడం జరిగిందన్నారు. ఉదయమే విద్యార్థులను పరీక్షించి కేంద్రాలకు పంపడం జరిగిందన్నారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయన్నారు. అలాగే ఛీఫ్ సూపరిండెంట్లుగా యాకుబ్రెడ్డి, రామ్చందర్లు వ్యవహరించారు. అలాగే కేంద్రాల వద్ద ఎలాంటి ఆటంకాలు లేకుండా ఎస్ఐ రాజేష్రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.




## కాటారంలో ముగిసిన వార్డు సభ్యుల శిక్షణా తరగతులు

కాటారం, మార్చి 14, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో గత ఐదు రోజులుగా కొనసాగుతున్న వార్డు సభ్యుల రెండవ విడత శిక్షణా కార్యక్రమం శనివారం ఘనంగా ముగిసింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఈ ముగింపు కార్యక్రమంలో శిక్షకులు వార్డు సభ్యులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో వార్డు సభ్యుల బాధ్యతలను వివరించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధిలో గ్రామ సంఘాల పాత్ర ఎంత కీలకమో తెలియజేస్తూ, ప్రతి వార్డును ఒక మోడల్‌గా తీర్చిదిద్దడం ద్వారానే ఖిఆదర్శ గ్రామంఖి సాధ్యమవుతుందని శిక్షకులు ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా శిక్షకులు డి. రాజశేఖర్, పందిరి శ్రీనివాస్, కర్ణకంటి నరేష్ గ్రామీణాభివృద్ధికి సంబంధించిన వివిధ ప్రభుత్వ పథకాలు, నిధుల వినియోగం మరియు వార్డు స్థాయిలో ఎదురయ్యే సమస్యల పరిష్కారంపై సభ్యులకు లోతైన అవగాహన కల్పించారు. అనంతరం శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. తమకు ఐదు రోజుల పాటు ఎంతో విలువైన సమాచారాన్ని అందించినందుకు గాను, శిక్షణ పొందిన వార్డు సభ్యులు కృతజ్ఞతగా శిక్షకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ ముగింపు వేడుకలో మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి

టేకుమట్ల మార్చి 14 ప్రభాతవార్త:



టేకుమట్ల మండలంలోని అసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఇచ్చేంతుల రాజ కొమురయ్య (60) అనే వ్యక్తి పల్సర్ బండి గుద్ది మృతి చెందినట్లు. టేకుమట్ల ఎస్సై అమూల్య తెలిపారు. ఎస్సై, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఇచ్చేంతుల రాజ కొమురయ్య (60) అనే వ్యక్తి టేకుమట్ల నుండి ఆశ రెడ్డి పల్లె కి నడుచుకుంటూ వెళ్తుండగా టేకుమట్ల గ్రామ శివారులోని హెచ్పి పెట్రోల్ బంకు దగ్గరకు రాగా రాఘవరెడ్డి పేట గ్రామానికి చెందిన. గండికోట ఉమేందర్ అనే వ్యక్తి పల్సర్ బండితో వెనుక నుండి వచ్చి గుద్దగా రాజకుమురయ్య అనే వ్యక్తి రోడ్డు మీద పడిపోయి. అపస్మార్క స్థితిలోకి వెళ్లగా. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై అక్కడికి చేరుకొని అతనిని తన యొక్క వాహనంలో చికిత్స నిమిత్తం చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా. మార్గమధ్యలో ఎదురుగా అంబులెన్సీ రాగా అతనిని అందులో ఆస్పత్రికి పంపించగా. డాక్టర్లు రాజ కొమురయ్య చనిపోయాడని నిర్ధారించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అమూల్య తెలిపారు.

# మంథనిలో ఇష్టారాజ్యంగా రెచ్చిపోతున్న రేషన్ డీలర్లు

### -పట్టించుకోని అధికారులు

మంథని రూరల్ ప్రభాతవార్త ;

మంథని పట్టణంలోని రేషన్ డీలర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ యదేచ్ఛగా పేదలకు అందించాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. పట్టణంలోని కొంతమంది డీలర్లు తమకున్న రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని తమకు ఎవరు అడ్డు వస్తారు తమను ఎవరు ఏం చేస్తారు అనే ధీమాతో రేషన్ బియ్యాన్ని పేదలకు అందించకుండా పక్కదారి పట్టిస్తున్నారు. రేషన్ బియ్యం కోసం వచ్చే వారిని బెదిరిస్తూ వారికి ఇతర కిరాణా సామాగ్రిని అప్పగించి వారి వేలిముద్ర ద్వారా బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. ఈ విషయం సంబంధిత అధికారులకు తెలిసిన వారు



పట్టించు కోకపోవడం విచారకరం. పట్టణంలోని కొంతమంది రేషన్ డీలర్లు ఇతర డీలర్లను బెదిరించి వారి వద్దకు వచ్చే లబ్ధిదారులను తమ షాపులకు వచ్చే విధంగా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మంథని పట్టణంలో రాజకీయ అండతో రేషన్ షాపులు నడిపిస్తున్న విచారణ జరిపి రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా లబ్ధిదారులకే అందే విధంగా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

రోడ్డు భద్రత, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి
యువతకు పోలీసుల సూచనలు

మంథనిరూరల్ ప్రభాతవార్త :



మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా పిల్లల భద్రత, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని మంథని పోలీసులు నిర్వహించారు. శనివారం మంథని పట్టణంలోని నృసింహ శివ కిరణ్ గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి రమేష్, ప్రవచనకర్త నాయక్ మహారాజ్, మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో మంథని ఎస్ఐ రమేష్ అతిథులకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలైతే వ్యక్తిగత జీవితం మాత్రమే కాదు, భవిష్యత్తు కూడా నాశనం అవుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని, చదువులో మెరుగైన ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. యువతలో సహజంగా ఉన్న ఉత్సాహం, శక్తిని క్రీడలు, చదువు మరియు సమాజ అభివృద్ధి కోసం వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ వయసులో ఉన్న శారీరక, మానసిక శక్తిని మత్తు పదార్థాల వైపు మళ్లిస్తే ముందుగా ఆరోగ్యం దెబ్బతింటుందని, తరువాత జీవితమే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా దూరం పెట్టాలని, ఎవరికైనా అలాంటి అలవాటు ఉన్నట్లు తెలిసితే వారిని మార్చే ప్రయత్నం చేయాలని, మార్పు రాకపోతే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాల్లో యువతే ఎక్కువగా బాధితులవుతున్నారని పేర్కొన్నారు. నివేదికల ప్రకారం రోడ్డు ప్రమాదాల్లో 60 నుండి 70 శాతం వరకు యువకులే ఉంటారని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కారును నడిపేటప్పుడు సీటు బెల్ట్ ధరించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, గ్రామ సర్పంచులు, మాజీ సర్పంచులు, పోలీస్ సిబ్బంది మరియు సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## చీకటిలో చిరుదివ్వే లక్షల కళ్లలో వెలుగు నింపిన లయన్స్ విజన్ కేర్ మహాసేవ

మంథని ప్రభాతవార్త ;

పేదరికం, నిరక్ష ్యం, వృద్ధాప్యం కలిసి చీకటిగా మారిన అనేక జీవితాల్లో వెలుగులు నింపుతూ లయన్స్ క్లబ్ విజన్ కేర్ నిజమైన మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. కన్నబిడ్డలే పట్టించుకోని పరిస్థితుల్లో చూపు మందగించి నిత్యజీవితానికి ఇబ్బందులు పడుతున్న పేద వృద్ధుల జీవితాల్లో ఆశాకిరణంగా మారింది ఈ సేవా యజ్ఞం. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన 16 మంది నేత్ర వైద్య సహాయకులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తొలి తెలంగాణ కంటి వెలుగు కార్యక్రమంలో పనిచేసిన అనుభవంతో ఈ మహత్తర సేవలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పరిధిలో శస్త్రచికిత్సలు నిలిచిపోవడంతో బాధితుల ఆవేదన చూసి ̃ఎలాగైనా చూపు ఇవ్వాలి” అనే సంకల్పంతో ప్రారంభమైన ఈ ప్రయాణం నేడు లక్షలాది మందికి జీవన వెలుగులు పంచుతోంది. 2021లో నేత్రవైద్య సహాయకులు పూదరి దత్తాగౌడ్ వ్యవస్థాపక అధ్యక్షులుగా, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జీ సహకారంతో సంస్థ స్థాపించబడింది. క్లబ్ ఏర్పాటు నుంచి విస్తరణ వరకు కట్కూరిసత్యనారాయణ కీలక పాత్ర పోషించారు. సేవే లక్ష ్యంగా, లాభాపేక్ష లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ విశేష సేవలు అందిస్తున్నారు. ఈ సేవలను చల్మెడ



కళాశాల సన్మానించడం విశేషం

లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు అంధత్వాన్ని తగ్గించడం లక్ష ్యంగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఇచ్చిన సైట్ ఫస్ట్” నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని లయన్స్ క్లబ్ విజన్ కేర్ ను 2021లో స్థాపించామని నేత్రవైద్య సహాయకులు, వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్ తెలిపారు. నెలకు సగటున 260 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు నిర్వహిస్తూ పేదల కళ్లలో వెలుగు నింపుతున్నామని చెప్పారు. రోగులకు ఉచిత రవాణా, భోజన వసతులు కల్పిస్తూ ఎలాంటి ఆర్థిక భారం లేకుండా సేవలు అందిస్తున్నామని వివరించారు. అంధత్వ సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడం, నివారించదగిన అంధత్వాన్ని తగ్గించడం, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన కంటి సంరక్షణ అందుబాటులో ఉండేలా చేయడమే తమ ప్రధాన లక్ష ్యమని పూదరి దత్తాగౌడ్ స్పష్టం చేశారు.

## గ్రామాల సమగ్ర అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్

**రామగిరి ప్రభాతవార్త:** గ్రామాల సమగ్ర అభివృద్దే ప్రభుత్వ లక్ష ్యమని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. శనివారం రామగిరి మండలంలోనిచందనాపూర్ గ్రామంలో నూతనంగా సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ తో కలిసి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ముఖ్యతిథిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (లీబివిళినిబిళీ) కింద రూ.15 లక్షల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్డును నిర్మించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి శ్రీధర్ బాబు చొరవతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సీసీ రోడ్ల సౌకర్యం కల్పించే దిశగా అడుగులు పడుతున్నాయని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీజడ్పీటీసీ ఎల్లేరామ్మూర్తి, రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ చీరాల మహేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు, ఉపసర్పంచ్ రజిత రామ్ చందర్, వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతులు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలి

**తుర్కపల్లి ,మార్చి 14 ప్రభాతవార్త**

రైతుల ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు సరియైన వ్యవసాయ విద్యుత్ సరఫరా అందడం లేదని అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు ఆ హామీని అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. అనేక గ్రామాల్లో లో వోల్టేజ్ సమస్య తీవ్రంగా ఉందని దీనివల్ల రైతుల మోటర్లు తరచూ కాలిపోతున్నాయని అన్నారు. అప్పుడు చేసి వ్యవసాయం చేస్తున్న రైతులకు ఇది



పెద్ద ఆర్థిక భారంగా మారింది అన్నారు అప్రకటిత విద్యుత్ కోతల కారణంగా బోర్లు నడవక పంటలు ఎండిపోతున్నాయని అన్నారు ప్రభుత్వ వెంటనే స్పందించి రైతులకు నిరంతరంగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని అన్నారు. లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించి కాలిపోయిన ట్రాన్స్ఫార్మరం తక్షణమే మార్చాలని డిమాండ్ చేశారు కాలిపోయిన రైతు మోటార్లకు సరైన నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ బానోతు శంకర్ నాయక్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు నరసింహ యాదవ్ ,సీనియర్ నాయకులు ధ్యాన బోయిన సత్యనారాయణ ,పాముల రామచంద్రం , మోత్కుపల్లి భిక్షపతి, యువమోర్చా జిల్లా కార్యదర్శి మేకల పాండు యాదవ్, మండల ఉపాధ్యక్షుడు ఆకుల భాస్కర్ ,ఆకుల శ్రీను ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు చిలుకూరి రమేష్ బర్మా జహంగీర్ రేఖల బాలరాజు, రమేష్ నాయక్ వల్లపు ప్రసాద్ గుగులోతు మోహన్ నాయక్ ,కందోజు బాల చారి, బ్రహ్మచారి, మహేష్ ,శ్రీరాములు పాల్గొన్నారు

# సామాజిక రక్షణ అంశాలపై అవగాహన

**నడిగూడెం, మార్చి 14, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా శనివారం నడిగూడెం పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సామాజిక రక్షణ అంశాల పట్ల స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ అజయ్ కుమార్ మాట్లాడుతూ 99 రోజుల కార్యచరణ కార్యక్రమాలలో పోలీస్ శాఖ తరపున ప్రజలకు రక్షణ అంశాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి రోడ్డు భద్రతా ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వివరిస్తున్నట్లు తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ప్రమాదాలకు అడ్డంకులను గమనించాలని సూచించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు హెల్మెట్ ధరించాలని అన్నారు. తప్పుడు మార్గంలో వాహనాలు నడపడం తో ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలియజేశారు.. ప్రజలు రోడ్డు నియమ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందాలని ప్రతి ఒక్కరు సురక్షిత గమ్యం చేరుకోవాలని కోరారు. అలాగే సైబర్ మోసాలను నివారించాలంటే అవగాహన అప్రమత్తత కలిగి ఉండాలని అపరిచితులకు వ్యక్తిగత సమాచారాన్ని ఫోటోలను ఇవ్వకూడదని కోరారు. బహుమతులు ఉన్నాయి ఉచితాలు ఉన్నాయి అంటే ఆత్యాశకు పోతే ఆర్థిక నష్టం తప్పదని గుర్తు చేశారు. మహిళలు పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని వేధింపులకు గురవకుండా ఉండదలంటే ధైర్యంగా ఫిర్యాదులు చేయాలని అన్నారు. డ్రగ్స్ మత్తులో ప్రజలు యువత అనారోగ్యం పాలవుతున్నారని మత్తు వల్ల ఏం చేస్తున్నామో తెలియని స్థితిలో నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు డ్రగ్స్ నిర్మూలించడానికి ప్రజలు పోలీస్ తో భాగస్వామ్యమై డ్రగ్స్ గంజాయి లాంటి వాటి గురించి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయితీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ఎమ్మెల్యే రాగమయి దయానంద్**

**తల్లాడ, మార్చి 14, ప్రభాతవార్త**

గ్రామపంచాయితీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్పష్టం చేశారు. శనివారం మండల పరిధిలోని పినపాక గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన అనంతరం సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామపంచాయితీ సర్పంచ్లు చేసిన పనికి డబ్బులివ్వకుండా పంచాయితీలను అప్పుల ఊబిలోకి నెట్టారని, రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సర్పంచ్‌లకు ఎన్నికలు నిర్వహించి, నిధులు మంజూరు చేయించడం



జరిగిందన్నారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా పినపాకలో చేపట్టిన పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. సర్పంచ్ గుర్రం శ్రీను ప్రణాళికాబద్ధంగా పంచాయితీ అభివృద్ధికి నిధులు సేకరించడంలో విజయవంతమవుతున్నారని అవకాశాలను బట్టి నిధులు సమీకరించుకోవడం అభినందనీయం అని కొనియాడుతూ తమను పట్టుబట్టి రోడ్ల అభివృద్ధికి నిధులు సమకూర్చుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా



ఓ చిన్నారి ఇంటికి వెళ్ళి ఆప్యాయంగా ఎత్తుకుని ఎమ్మెల్యే ఆశీస్సులందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఏ.శ్రీధర్‌రాజు, ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా చౌదరి, నాయకులు కాపా సుధాకర్, గుర్రం నాగేశ్వరరావు, దుండేటి వీరారెడ్డి, గుజ్జర్లపూడి చింటు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించండి

**తల్లాడ, మార్చి 14, ప్రభాతవార్త**

అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించి, గ్యాస్ సరఫరాపై గందరగోళాన్ని తొలగించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు మాచర్ల భారతి అన్నారు. శనివారం తల్లాడలో కళ్యాణపు కృష్ణయ్య అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ శాఖ సమావేశంలో భారతి మాట్లాడుతూ అమెరికా పెట్రోల్ ఉత్పత్తులను తమ ఆధీనంలోకి తెచ్చుకోవడం కోసం ఇజ్రాయిల్ ఇరాన్ మధ్య యుద్ధాన్ని సృష్టించిందని అన్నారు. అమెరికా ఊహించిన దానికి భిన్నంగా ఇరాన్ దాడిని ఎదుర్కొని వ్యూహాత్మక ప్రతి దాడి చేస్తుందన్నారు. ఇప్పటికైనా యుద్ధాన్ని ఆపేందుకు అమెరికాకు వ్యతిరేకంగా పనిచేసే భారత్ ప్రజలపై గ్యాస్, వ్యవసాయ దిగుమతులపై ప్రభావం పడకుండా ఇరాన్‌కు మద్దతు తెలపాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు శీలం



సత్యనారాయణరెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, చల్లా నాగేశ్వరరావు, షేక్ మస్తాన్, నన్నెసాహెబ్, కట్ల దుర్గారావు, మేడి భిక్షం, పారసాని వెంకటయ్య, చావ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# హైనా దాడిలో దూడమృతి



**నర్మెట, మార్చి 14 ప్రభాతవార్త :**

నర్మెట్ట మండలంలోని గుడిరామవరం గ్రామ పరిధిలో రైతు చెవుల పర్షరాములుకు చెందిన ఒక దూడను హైనా దాడి చేసి చంపేసిన ఘటన గ్రామంలో కలకలం రేపింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గండిరామవరం గ్రామానికి చెందిన రైతు చెవుల పర్షరాములు తన పశువులను గ్రామ సమీపంలోని పొలాల్లో మేపడానికి వదిలి పెట్టగా, రాత్రి సమయంలో అడవి జంతువు దాడి చేసింది. ఉదయం వెళ్లి చూడగా దూడ మృతదేహం కనిపించడంతో రైతు కుటుంబసభ్యులు గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు. మొదట ఈ ఘటనను పులిదాడిగా గ్రామస్తులు అనుమానించినప్పటికీ దూడపై ఉన్న గాయాల ఆధారంగా ఇది హైనా దాడి కావచ్చని స్థానికులు భావిస్తున్నారు. గ్రామ పరిసర ప్రాంతాల్లో అడవి జంతువులు సంచరిస్తున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ ఘటనతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి గ్రామ పరిసర ప్రాంతాల్లో గస్తీ ఏర్పాటు చేసి, అడవి జంతువుల సంచారాన్ని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రశాంతంగా ఒకేషనల్ పరీక్షలు

**జనగామ టౌన్, మార్చి 14 ప్రభాతవార్త :**

జనగామ జిల్లావ్యాప్తంగా 13వరోజు ఒకేషనల్ బ్రిడ్జికోర్స్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 7పరీక్షా కేంద్రాలలో 13వరోజు మొదటి సంవత్సరం ఒకేషనల్ గ్రూపుకు సంబంధించి మొత్తం 644మంది విద్యార్థుల హాజరుకు గాను 43మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 601(93.32శాతం)మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు.

# ఐక్యతతో పండుగలు జరుపుకోవాలి - డీసీపీ బి.రాజమహేంద్రనాయక్



**జనగామ కల్చరల్, మార్చి 14 ప్రభాతవార్త :**

హిందూ ముస్లింలు ఐక్యతతో అన్నిపండుగలు జరుపుకోవాలని వెస్ట్‌జోన్ డీసీపీ బి.రాజమహేంద్రనాయక్ సూచించారు. జనగామ జిల్లాకేంద్రంలోని ఏక్‌మినార్ మక్కామసీద్‌లో శనివారం ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి డీసీపీ రాజమహేంద్రనాయక్, ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణరెడ్డి హాజరు కాగా, ఏక్‌మినార్ మక్కా మసీద్ కమిటీ అధ్యక్షుడు, అడ్వకేట్ యండి.జమాల్‌షరీఫ్ డీసీపీ, ఎస్‌హెచ్‌ఓలకు స్వాగతం పలికి వారిని శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ రంజాన్ ఒక పవిత్రమైన నెల అని, రంజాన్ ఉపవాస సమయంలో ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా సంతోషదాయకం అన్నారు. హిందూ ముస్లింలు ఐక్యతతోనే అన్ని పండుగలు జరుపుకోవాలని సూచించారు. అలాగే ప్రత్యేకంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ చెన్నకేశవులు, అబ్దుల్ మన్నాన్ రాజీయూత్ లీడర్, గాలిబ్ మోహియుద్దీన్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**తల్లాడ, మార్చి 14, ప్రభాతవార్త**

ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన జర్నలిస్టు అద్దంకి సురేష్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రాగమయి పరామర్శించారు. సురేష్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం సురేష్ మరణానికి గల కారణాలను కుటుంబ సభ్యులనడి అడిగి తెలుసుకున్నారు.

# గ్యాస్ సిలిండర్లకు కొరతలేదు : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

## బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలని హెచ్చరిక.

## సరఫరా పర్యవేక్షణకు జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** జిల్లాలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరా పరిస్థితులపై శనివారం అధికారులతో సమీక్ష నిర్వహించారు.హాస్టళ్లు, పాఠశాలలు, గురుకులాలు, ఆసుపత్రుల్లో గ్యాస్ సరఫరా లో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే సంబంధిత శాఖలు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు.గ్యాస్ సిలిండర్లను కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ అంశంపై పోలీసులు, రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.జిల్లాలో గ్యాస్ సరఫరాను పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, జిల్లా పౌర సరఫరాల అధికారి సమన్వయకర్తగా 12 మంది సభ్యులతో జిల్లా శక్తి



సరఫరా పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే కమర్షియల్‌గా వినియోగిస్తున్న 11 గృహ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని 8 కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.గ్యాస్ సరఫరాలో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే టోల్ ఫ్రీ నంబర్ 18004257109కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.

# సర్పంచ్‌లకు ప్రత్యేక శిక్షణ

### 99 రోజుల ప్రజా పాలనా ప్రణాళిక అమలుపై అవగాహన.

### మహిళలు, పిల్లల సంక్షేమ పథకాలపై వివరాలు

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** 99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏటూరునాగారం మండల కేంద్రంలో సర్పంచ్‌లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని శాఖల మండల అధికారులు పాల్గొని ప్రభుత్వ పథకాల అమలు విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత మాట్లాడుతూ మహిళలు, పిల్లల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సేవలను వివరించారు. సఖి కేంద్రం, శిశు సహాయవాణి 1098 ద్వారా అందుతున్న సేవలను తెలియజేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు కాని



చిన్నారులను గుర్తించి సేవల్లో చేర్చడం, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం అందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాలని అధికారులు తెలిపారు.

# గ్యాస్ బ్లాక్‌లో అమ్మితే కఠిన చర్యలు

### వాజేడు తహశీల్దార్ శ్రీనివాస్



**ప్రభాతవార్త వాజేడు** గ్యాస్ బ్లాక్ లో అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ శ్రీనివాస్ గ్యాస్ డీలర్లను హెచ్చరించారు. అంతర్జాతీయ ఉద్రిక్తత వలన పలు సామాజిక మాధ్యమాల్లో గ్యాస్ కొరత ఏర్పడుతుంద వార్తల గ్యాస్ డీలర్లు సొమ్ము చేసుకోవడానికి ఎక్కువ ధరకు గ్యాస్ అమ్మిన లేక కమర్షియల్ సిలిండర్ డొమెస్టిక్ సిలిండర్లు అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని హేయ్ రా అన్నారు. శనివారం వాజేడు ఎస్ఐ సతీష్ తో కలిసి మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ ని సందర్శించిన ఆయన గ్యాస్ నిలువలు బ్లాక్ చేసి వినియోదారులకు అమ్మకపోతే చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారత్ గ్యాస్ యాజమాన్యానికి ముందస్తు నోటీసులు జారీ చేశారు.అదేవిధంగా వ్యాపారులు కమర్షియల్ గ్యాస్ ని వినియోగించాలని డొమెస్టిక్ గ్లాసును వినియోగించద్దని హెచ్చరించారు. అలా ఎవరైనా వినియోగిస్తే చట్టరిత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు. నీలిరంగు ఉన్న గ్యాస్ సిలిండర్ మాత్రమే వ్యాపారులు వాడాలని వారు తెలిపారు. మండలంలో గ్యాస్ అక్రమంగా అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రాంజీ, గర్దావర్ కుమారస్వామి తదితరులు ఉన్నారు

# ప్రజా పాలన ప్రణాళిక శిక్షణ కార్యక్రమం లో అవగాహన.

### మంగపేట మార్చి14, ప్రభాత వార్త.

మండల పరిషత్ అభివృద్ధి అధికారి, భద్రు మాట్లాడుతూ మంగపేట మండలంలో సర్పంచులు లేని కారణముగా గ్రామ పత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శులు అవగహన శిక్షణ కార్యాక్రమము ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. ప్రతీ శాఖ లో జరుగుతున్న ప్రజా పాలనలో అమలు అవుతున్న పథకాలు వాటి పనితిరు ప్రతి శాఖకు సంభందించిన అధికారి ఈ శిక్షణ కార్యక్రమంలో వివరించారు. వ్యవసాయ శాఖ చేరాలు, వ్యవసాయ శాఖలో చేపట్టు కార్యక్రమం లు వ్యవసాయ యంత్రికరణం, రైతు భరోసా, రైతు బీమా కు అర్హతలు, ఖరీఫ్ లో పచ్చి రొట్టె వేయడం, ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం లాంటి విషయాలు ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. అటవీ శాఖ మండల రేంజ్ అధికారి తమ శాఖలో చేయు పనులు గురించి వివరాలు తెలిజేస్తూ ఫారెస్ట్ యాక్ట్, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా, నర్సరీ లు, అటవీ లోకి ప్రవేశం వంటి వివరాలు ఈ శిక్షణ కార్యాక్రమములో తెలియజేశారు. పోలీస్ శాఖ :స్టేషన్ హౌస్ అధికారి, టీ వి ఆర్ సూరి మాట్లాడుతూ బాల్యవివాహాలు జరుగు సమయం లో పోలీస్ వారి పాత్ర గురించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు వాటికీ గల శిక్షలు, పలు సెక్షన్ లు గురించి సవివరంగా తెలియజేశారు. రెవెన్యూ శాఖ తోట రవీందర్, తహసీల్దార్ మాట్లాడుతూ తమ శాఖ లో ఎన్ ఎఫ్ బి ఎఫ్ , కల్యాణ లక్ష్మి, రేషన్ కార్డుల మంజూరి, ఆర్ ఓ ఎఫ్ ఆర్ వ్యవసాయం భూములు, వంటి వివరాలు తెలియజేశారు. విద్యుత్ శాఖ అధికారి అయిన కృష్ణ రావు, ఏఈ ఎలక్ట్రిసిటీ మాట్లాడుతూ గృహ జ్యోతి, మీటర్ కనెక్షన్, కరెంట్ సమస్యలు వాటి పరిష్కారం, లో వొల్టెజ్ సమస్యకు పరిష్కారం, విద్యుత్ లైన్ వేయుట లో అటవీ శాఖ అనుమతులు వంటి వివరాలు తెలియజేశారు. ఐకేపీ ఏ పి ఎం మాట్లాడుతూ మహిళా సంఘాలు 1190 సంఘాలు వున్నాయి అని, శ్రీ నిధి, మహిళా సంఘాలు బస్సు లు నడుపుట, బ్యాంకు లింకేజి స్కీమ్ వివరాలు తెలిజేశారు. సీడీపీఓ శ్రీ ప్రేమ లత మాట్లాడుతూ బాల్య వివాహాలు, దివ్యంగులు, మిషన్ శక్తి, మిషన్ వఛల్యా,, మహిళా సాధికత వంటి వివరాలు తెలియజేశారు. ఏ ఇ యాకన్నా, మండలం లో త్రాగు నీటి సమస్యలు, పైప్ లైన్ వంటి వివరాలు తెలియజేశారు. మనస్విని, ఏ ఇ హౌసింగ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరి, వాటి పురోగతి వివరములు ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా తెలిజేశారు.ఎన్ఆర్ఈజీప ఏ పి ఓ అంకుష్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకములు, జాబ్ కార్డులు, ఉపాధి పనులు 125 పని దినాలు, చేక్ డ్యామ్ లు నిర్మాణం, నర్సరీ లు వంటి వివరాలు తెలియజేశారు.



# ములుగు వార్త

# నిర్భయ నిధి" కి ములుగు జిల్లా ఎంపిక

## మహిళలు, బాలికల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు.

## కేంద్ర మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మహిళలు, బాలికల భద్రతను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిర్భయ నిధి పథకంలో ములుగు జిల్లాను ఎంపిక చేశారు. ఈ నిర్ణయంపై రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఢిల్లీలో కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణ దేవిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ పథకం కింద ములుగు జిల్లాలో మహిళలు, బాలికల భద్రతను మెరుగు పరిచేందుకు నిఘా వ్యవస్థలు, అత్యవసర సహాయ సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమం విజయ వంతంగా అమలు కావడానికి జిల్లా అధికారులతో సమన్వయం చేస్తామని చెప్పారు.అదేవిధంగా శిశు సంరక్షణ కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బంది వేతనాలను పెంచాలని కేంద్రాన్ని మంత్రి సీతక్క కోరారు. ప్రస్తుతం వారికి అందుతున్న గౌరవ వేతనం తక్కువగా ఉందని, వారి బాధ్యతలను దృష్టిలో ఉంచుకుని పెంపు అవసరమని విజ్ఞప్తి చేశారు.

# ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

### జిల్లాలో 20 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ.

### 3290 మందికి గాను 3286 మంది హాజరు.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** పదో తరగతి పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ప్రారంభమైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. సిద్దార్థ రెడ్డి తెలిపారు. మార్చి 14 నుంచి ప్రారంభమైన పరీక్షలు 20 కేంద్రాల్లో నిర్వహించగా 3290 మంది విద్యార్థులకు గాను 3286 మంది హాజరై, నలుగురు గైర్హాజరయ్యారని చెప్పారు.పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి, తాను కూడా 15 పరీక్షా కేంద్రాలను సందర్శించినట్లు తెలిపారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగలేదన్నారు.విద్యార్థులు పరీక్షల మధ్య ఉన్న రోజుల్లో పాఠశాలకు హాజరై ఉపాధ్యాయుల సూచనలతో తదుపరి పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహా ప్రతిష్ఠ భూమి పూజ



**ప్రభాతవార్త ఏటూరునాగారం: మార్చి 14** మండల కేంద్రంలోని వై జంక్షన్ సమీపంలో ఛత్రపతి శివాజీ విగ్రహా ప్రతిష్టాపన పనులు చేపట్టినట్లు ఛత్రతీపతి శివాజీ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు తాడూరి దీనబాంధవస్వామి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని శివాజీ జంక్షన్ వద్ద విగ్రహా ప్రతిష్టాపన కోసం గ్రామస్తులు, యువకుల సమక్షంలో భూమి పూజ నిర్వహించారు. శివాజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విగ్రహాన్ని నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ కమిటీ సభ్యులు, రామాలయం కమిటీ ఆలయ చైర్మన్ అలువాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

# మండల పరిషత్ కార్యాలయంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశం

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీవో మమత అధ్యక్షతన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం పీ. ఓ. మమత మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ములుగు ఆదేశముల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 డేస్ కార్యాచరణ అమలు కొరకై సమస్త మండల స్థాయి సంబంధిత అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రణాళికలు మూడు ప్రతులతో హాజరైనారు. సర్పంచులకు కూడా ప్రతులను ఇచ్చిన అనంతరం సంబంధిత ఈ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమము సంబంధిత 24 శాఖల అధికారులతో ప్రణాళికలు రూపొందించబడిన వాటిని విజయ వంతము చేయుటకు గాను సర్పంచ్ ల తో సమన్వయము చేసుకోవాలని తెలిపినారు. అన్ని శాఖల అధికారులతో ప్రణాళికలు రూపొందించ బడిన ప్రకారము ఈ 99 రోజులలో విజయవంతము చేయా లన్నారు జిల్లాలోనే మన మండలంను ఆదర్శ మండలం గా రూపొందించా లన్నారు ఈ కార్యక్రమం చివరలో అన్ని గ్రామ పంచాయతీలయందు గ్రామసభలు ఉంటాయన్నారు ఆ గ్రామసభలలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే పరిష్కారాలకు చర్యలు గైకొనాలన్నారు. ఈ సమావేశంలో సర్పంచులు, స్థానిక తహసిల్దార్ సృజన్ కుమార్, పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్హెచ్ ) ఎస్.కె తాజుద్దీన్ పసర, మండల విద్యాశాఖ గొంది దివాకర్, అధికారి, కే జితేందర్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి ,మెడికల్ ఆఫీసర్లు, సంబంధిత డిఆర్డిఏ డిపిఎం స్పెషల్ ఆఫీసర్, ఏపీవో ఈజీఎస్, ఏపీఎం సర్ప్, ఫారెస్ట్ అధికారి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, మరియు అన్ని శాఖల ఏఈలు పి ఆర్, ఆర్ అండ్ బి, ఎం.బి ఇంట్రా , ఎలక్ట్రిసిటీ గారలు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం వార్త

# మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సహాయం

గోవిందరావుపేట, ప్రభాతవార్త.



మండలంలోని రంగాపూర్ గ్రామానికి జజ్జరి రామక్క మృతిచెందగా శనివారం మృతురాలి కుటుంబాన్ని గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ పరామర్శించి 3 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మృతురాలికి సంతాపం తెలియజేశారు, ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూమృతి రాలి కుటుంబ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళ్ల సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది ఉంటుందని తెలిపారు, కార్యక్రమంలో కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, ఆత్మ కమిటీ పాలకవర్గ సభ్యులు రామచంద్రపు వెంకటేశ్వర రావు, సర్పంచ్ మోడెం సమ్మక్క, ఉపసర్పంచ్ బల్లూరి శ్రీను, తోకల అహల్య, జెజ్జరి సౌజన్య, గద్దం మంజుల, వట్టం నాగయ్య, గ్రామ అధ్యక్షులు వాసం రాము, రేగ కృష్ణారావు, భూక్య జగన్, వంక లక్ష్మీ నారాయణ, తుమ్మల శివ, మోడెం నారాజీ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై అవగాహన సదస్సు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::




ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్థాయిలో అవగాహన సదస్సు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో వివిధ శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సాల్మన్ రాజు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో మూడు రాజు, తాహసిల్దార్ గిరిబాబు, సబ్ ఇన్స్పెక్టర్ చల్ల రాజు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ డోలి శంకర్, ప్రభుత్వ వైద్యాధికారి శ్రీకాంత్, ఉపాధి హామీ పథకం ఎపిఒ రాజు, ఏపీఎం ధర్మేందర్, ఎంపీఒ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి, విద్యుత్ శాఖ, వివిధ గ్రామాల సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడవికి నిప్పు పర్యావరణానికి పెను ముప్పు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త: :** మండలం లోని లక్ష్మీదేవి పేట



గ్రామములో అటవీ శాఖ ఆధ్వర్యములో చేపట్టిన అడవిలో అగ్ని ప్రమాదాల నివారణ చర్యల పై అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ వంశావతి రమేష్ మాట్లాడుతూ అడవిలో నిప్పు.. పర్యావరణానికి పెనుముప్పు.. అడవి సంరక్షణ సమస్త జీవకోటి పరిరక్షణ అన్న నినాదంతో అవగాహన అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని అడవి ప్రాంతాల్లో నేలపై ఆకులు ఎండినా, తుప్పలు వాటి అంతట అవే కుళ్లి నేలపై సారముల ఏర్పడతాయని వాటిని, కాల్చి బూడిద చేయరాదని అన్నారు. అటవీ ప్రాంతాల్లో కాల్చిన సిగరెట్, బీడీలు, మంటలకు సహకరించే వస్తువులు పడేయా రాదని ఆమె తెలిపారు. తేనె, బీపుర్లు మొదలగు అటవీ ఉత్పత్తులు సేకరించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బిట్ ఆఫీసర్ రూప్ కుమార్ తో వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో అధికారుల తనిఖీలు

మంగపేట మార్చి14, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వాహిస్తున్న కార్యక్రమంలో అధికారులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి పనులు పరిశీలిస్తున్నారు. సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. వారికి సలహాలు సూచనలు ఇస్తున్నారు. అందులో భాగంగా మంగపేట మండలం లో 99 రోజుల ప్రజా ప్రణాళిక ప్రగతి పాలన లో భాగంగా శుక్రవారం రాత్రి ఎంపీడీవో బద్రు మంగపేట మండలం బ్రాహ్మణపల్లి ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వసతి గృహ సిబ్బందిని ఆదేశించారు. వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించే విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా చదువుపై దృష్టి కేంద్రీకరించాలని క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని విద్యార్థులకు సూచించారు. అదే విధంగా 99 రోజుల ప్రజా ప్రణాళిక ప్రగతి పాలన లో భాగంగా శనివారం మంగపేట తహసిల్దార్ తోట రవీందర్ మంగపేట మండల కేంద్రం లోని కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యా యుల పనితీరు, వసతుల కల్పన, ఇతర అంశాలను స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు తగు సూచనలు చేశారు. అనంతరం విద్యాలయ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# పరీక్షలు అంటే భయం వద్దు.

పరీక్షలు మంచిగా రాసి మంచి మార్కులు సాధించాలి.

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శానం నిర్మల

**మంగపేట మార్చి14. ప్రభాతవార్త.** 10వ తరగతి పరీక్షలు రాస్తున్న మంగపేట మండలం విద్యార్థినీ, విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపిన మంగపేట మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శానం నిర్మల ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు భయం వద్దు ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయండి. క్రమ శిక్షణతో చదివి, పట్టుదలతో రాణించి మీ లక్ష్యాలను చేరుకోవాలి పరీక్షల్లో మంచి మార్కులతో విజయం సాధించి, మీ తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి



మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాము. మీ కష్టానికి తగిన ప్రతిఫలం లభించాలని, మీరు అద్భుతమైన మార్కులతో విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోగలరు. 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఎల్పిజి గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదు

సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాలను ప్రజలు నమ్మొద్దు

వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త : :** పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల్లో వంటగ్యాస్ కొరత ఉన్నట్లు జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని, రాష్ట్రంలో సైతం ఎల్పిజి గ్యాస్ కి ఎలాంటి కొరత లేదని వెంకటాపూర్ తాహసిల్దార్ గిరిబాబు అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం తహసిల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ తాహసిల్దార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో వంట గ్యాస్ కొరత లేదని అన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారాలను వెంకటాపూర్ మండల ప్రజలు నమ్మొద్దని సూచించారు. గ్యాస్ సరఫరా, నిలువలు, పంపిణీ వ్యవస్థపై సమన్వయంతో పనిచేస్తూ సకాలంలో వినియోదారులకు వంటగ్యాస్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. అక్రమ నిలువలు, బ్లాక్ మార్కెట్ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. గ్యాస్ సరఫరా పై వస్తున్న అసత్య ప్రచారాలను వెంకటాపూర్ ప్రజలు నమ్మొద్దని, మండల ప్రజలకు గ్యాస్ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన అన్నారు. గ్యాస్ సరపరా విషయంలో సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే సంప్రదించాలని ఆయన సూచించారు.

# ప్రారంభమైన పదవ పరీక్షలు.

100శాతం హాజరు. ఎం ఈఓ మేనక.

**మంగపేట మార్చి 14. ప్రభాతవార్త.** మంగపేట మండలం లోని పదవ తరగతి పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయని ఎం ఈఓ మేనక తెలిపారు. మంగపేట సెంటర్లో మొత్తం విద్యార్థులు 133, కమలాపురం సెంటర్లో



మొత్తం విద్యార్థులు 150, రాజుపేట సెంటర్లో మొత్తం విద్యార్థులు 95 , మూడు సెంటర్లో మొత్తం విద్యార్థులు 378 అందరూ హాజరయ్యారు. ఏ ఒక్క విద్యార్థి కూడా ఆబ్సెంట్ కాలేదని పేర్కొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ13 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మార్చి 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా జనసేన పి ఓ సి సభ్యులు గద్దం రాకేష్ ఆధ్వర్యంలో భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ ముఖద్వారం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సీనియర్ నాయకులు డా గోళ్ల రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రానున్న గ్రేటర్ వరంగల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని తెలియజేశారు. పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న వారికి అవకాశం కల్పించబోతుంది, ముందు ముందు జనసేన పార్టీలో పెద్దఎత్తున చేరికలు జరగబోతున్నాయని అని అన్నారు. పి ఓ సి సభ్యులు గద్దం రాకేష్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్



ఎన్నికలే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాల్సిందిగా త్వరలో అన్ని డివిజన్ లో కమిటీలు వేసి భారీ సభను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ముక్కా అభిలాష్, కొల్లూరి అనుదీప్, స్వధఖర్గం హరిధర్, మేకల సురేష్ , దినేష్, శివాజీ, కార్తీక్ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.




## (జడ్సన్) కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే,కెఆర్.నాగరాజు



కాజీపేట్ మండల్ మార్చి14(ప్రభాతవార్త)

టేకులగూడెం గ్రామానికి చెందిన,ఆరుమాళ్ళ. సుధాకర్(జడ్స న్)తండ్రి మాణిక్యం,టేకులగూడెం(కాలనీ)నేషనల్ హైవే రింగ్ రోడ్డు మీద ప్రమాదవశాత్తు మరణించగా వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి అధైర్య పడొద్దు ధైర్యంగా ఉండాలని మనో ధైర్యాన్ని చెప్పి పరిస్థితులను గమనించి ఇందిరమ్మ గృహం మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాచర్ల.మహేష్ చంద్ర, క్రిస్టఫర్, మా తంగి.సునీల్,పోడిశెట్టి.పున్నం చందర్, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం

మార్చి 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రారంభమైన నేపథ్యంలో హనుమకొండలోని పలు పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆకస్మికంగా తనిఖీ చేశారు.హనుమకొండ లష్కర్ బజార్లోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హై స్కూల్ మరియు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు కల్పించిన తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన పరిసరాలు, టాయిలెట్ వసతులు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షల నిర్వహణ దృష్ట్యా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును కూడా పరిశీలించారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల్లో వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ఈ తనిఖీల సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ జామ్ పాపం ఎవరిదీ

పురపాలకులదా పోలీసులదా?

( పరకాల ప్రభాతవార్త )

పరకాల పురపాలక పరిధిలోని ప్రధాన రహదారుల్లో ఏర్పడే ట్రాఫిక్ జామ్ పాపానికి బాధ్యులెవరని జనం ప్రశ్నిస్తున్నారు. నడిరోడ్డు మీదనే వాహనాలు నిలిపి ఎక్కడికో వెళ్ళిపోతారు. కొందరైతే వాహనాలను రోడ్ల మీదనే నిలిపి బాతాఖాని కొడుతుంటారు. పగలబడి నవ్వుకుంటుంటారు. తమ వెనుక ముందు నిలిచిన వాహనదారులు హారన్ కొట్టిన ఉలుకు పలుకు ఉండదు. ఎవరైనా బండి పక్కకు జరుపు అంటే ఎవడికి చెబుతావో చెప్పుకోపో!ఎవడొచ్చి పీకేదేమీలేదు అంటూ దాబాయింపు. అలాంటి వారి తరహాలోనే వైట్ కాలర్ ల ఆగడాలు కూడానూ వారికి ఒక్క కానిస్టేబుల్ పరిచయం ఉన్నా చాలు వైట్ కాలర్ లు కాలర్ ఎగుర వేసుకుంటూ తిరుగుతుంటారు. తెల్లవారిందే తడవు పరకాల పట్టణ రహదారుల్లోని కూడళ్ళ అడ్డా చేసుకుని నిలబడతారు. అదే సమయంలో పాఠశాలలకు చెందిన వ్యాన్ లు కూడా విద్యార్థులను పాఠశాలకు చేర్చడానికి తిరుగుతుంటాయి. కాగా ఆ సమయంలో కూరగాయలు, చేపలు, మాంసము ఖరీదు చేయడానికి వచ్చే వినియోగదారులు పార్కింగ్ లేకపోవడంతో రహదారిపైనే నిలిపి వేయడం ప్రధాన సమస్య. అలాగే వెల్లంపల్లి రోడ్డులో రెండు చోట్ల ఆటోల అడ్డాలు ఉంటాయి. వాటిని రోడ్లపైనే నిలిపి ప్రయాణికుల కోసం వేచి ఉండడం గమనార్హం. ఆ వైపు షాపింగ్ కు వచ్చిన



వారు వాహనాలను రోడ్డుపైనే నిలపడం గమనార్హం. అలాగే బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ నుంచి పరకాల పట్టణంలోకి వెళ్ళడానికి సిఎస్ఐ రోడ్డు ప్రధానంగా మారింది. ఈ దారిలో ఆవారాగాళ్ళు, వైట్ కాలర్ లు, రౌడీయిజం చెలాయించే వారు అడ్డాగా చేసుకుని ఒక టీ కొట్టు వద్ద జమకూడడం, గంటలకొద్దీ పిచ్చాపాటితో పాటు సెటిల్ మెంట్ల గురించి చర్చించుకోవడం నిత్యకృత్యం. వాళ్ళకు చెందిన వాహనాలు నడిరోడ్డు మీదనే. విచిత్రమేమిటంటే ఇతరుల వాహనాలను ఫోటోలు తీసి నోటీసులు పంపడం గమనార్హం. ఇంతకంటే ఘోరం ఏమిటంటే 108 అంబులెన్స్ వస్తే దానికి దారి ఉండదు. వాహనాలు తొలగించే వరకు ఆగాల్సిందే. ఇది పట్టణంలోని అన్ని ప్రధాన రహదారుల్లో ఎదురవుతున్న ప్రమాద ఘంటికలు. అయినా అధికారుల్లో తాబేలు లాంటి నడక లేదు. అంతకుమించి చీమకుట్టినట్లు కూడా అనిపించడం లేదు. వేతనాలు తప్ప... విధులుసున్నా!

## 5 రోజుల ప్రత్యేక సెలవులు ప్రకటించాలి

తెలంగాణ రాష్ట్ర మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ తాజొద్దీన్

పరకాల మార్చి 14 (ప్రభాతవార్త )



ముస్లింల అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్ (ఈద్‌ఉల్‌ఫితర్) సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఐదు రోజుల ప్రత్యేక సెలవులు ప్రకటించాలని తెలంగాణ స్టేట్ మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ తాజొద్దీన్ ఒక ప్రకటన లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రంజాన్ పండుగ ముస్లింలకు ఎంతో ముఖ్యమైనదని, ఈ పండుగను తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామాల్లో జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారని తెలిపారు.పండుగ ప్రయాణాలకు సమయం అవసరం ఉంటుందని,ఉద్యోగ, ఉపాధి కారణాల వల్ల నగరాల్లో నివసిస్తున్న వేలాది మంది ముస్లింలు రంజాన్ పండుగను జరుపుకోవడానికి తమ తమ స్వగ్రామాలకు వెళ్లాల్సి ఉంటుందని, కేవలం ఒక్క రోజు సెలవుతో ఇది సాధ్యం కాదని పేర్కొన్నారు.దసరా, సంక్రాంతి పండుగల సందర్భంగా సెలవులు ఇచ్చినట్లే, రంజాన్ పండుగకు ముందు రెండు రోజులు మరియు పండుగ తర్వాత రెండు రోజులు కలిపి మొత్తం ఐదు రోజుల సెలవులను అధికారికంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.దూర ప్రాంతాలకు ప్రయాణం చేసే పేద, మధ్యతరగతి కార్మికులు మరియు ఉద్యోగులకు ఈ సెలవులు ఎంతో ఉపశమనంగా ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు.అంతేకాకుండా, తెలంగాణలోని గంగా–జమున తహజీబ్ సంప్రదాయానికి అనుగుణంగా అందరికీ సమాన గౌరవం ఇవ్వడం అవసరమని, మైనార్టీల మనోభావాలను గౌరవిస్తూ ప్రభుత్వం ఈ విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించి తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని మొహమ్మద్ తాజొద్దీన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.

## ఏసీపీ నాగయ్య గౌడ్ ను పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్

మార్చి 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:వరంగల్ ఏసీపీ కందునూరినాగయ్యగౌడ్, ఎఎస్ఐ సురేష్ లను ఇనుగుర్తి మండల కేంద్రం లోని ఆయన స్వగృహంలో ఆయన మాతృమూర్తి ఉపేంద్రమ్మ గౌడ్ అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారన్న విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పరామర్శించారు. రమేష్ గౌడ్ తో పాటు, జై గౌడ్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మార్క రవి గౌడ్ లు కీశే. ఉపేంద్రమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ గోపా నాయకులు తడుక సుమన్ గౌడ్, కానిస్టేబుల్ రడం రాంబాబు గౌడ్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ కిట్స్(రంజాన్ తోఫా)పంపిణీ చేసిన ఎమ్మెల్యే,నాయిని

కాజీపేట్ మండల్ మార్చి14(ప్రభాతవార్త)

పవిత్ర రంజాన్‌పర్వదినాన్ని,పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదర సోదరీమణులకు అందజేస్తున్నరంజాన్ తోఫా"కిట్స్ ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు,నాయిని.రాజేందర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాజీపేట 63 వ డివిజన్ పరిధిలోని జామ మస్జిద్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా



ముస్లిం సోదరీమణులకు రంజాన్ తోఫా కిట్స్ అందజేశారు.నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 1700 మంది లబ్ధిదారులకు ఈ కిట్స్ అందనున్నట్లు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందనిఅన్నారు.రంజాన్ మాసంలో నియోజకవర్గంలో 7 ప్రధాన మస్జిద్ లకు 1 లక్ష చొప్పున 7 లక్షలను మంజూరు చేశామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,మత పెద్దలు, పార్టీ నాయకులు అధికారులు,ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## జిల్లాలో సంక్షేమ హాస్టళ్లలో ఫేషియల్ రికగ్నిషన్ విధానం అమలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

జిల్లాలోని వివిధ సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు , సిబ్బంది హాజరు నమోదు ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు.సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# జనసేన పార్టీ 13వ ఆవిర్భావం సందర్భంగా వర్ధన్నపేటలో సేవా కార్యక్రమాలు

## పాల్గొన్న జనసేన నాయకులు

## హాస్పటల్ ల్లో రోగులకు పండ్లపంపిణి



**వర్ధన్నపేట/మార్చి 14 ప్రభాత వార్త**

జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. జనసేన పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ బర్ల శివ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు వర్ధన్నపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపన నుంచి ప్రజల సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తోందని తెలిపారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడే విధంగా పని చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం వర్ధన్నపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పండ్లు పంపిణీ చేశారు. రోగులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల నాయకులు కొత్తూరు అంజి, తుల్ల శ్రవణ్ కుమార్, ఆంజనేయులు, పర్వతగిరి మండల నాయకులు సంపత్, శివ వందిత్, ఆనంద్ హాజరయ్యారు. జనసేన పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం

వరంగల్ వార్త

# 10 వ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన వరంగల్ జిల్లా కలెక్టర్

**గీసుగొండ ప్రభాతవార్త.**



మన రాష్ట్రంలో పదవ తరగతి విద్యార్థుల వార్షిక పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహిస్తున్న విషయం తెలిసినదే. అందులో భాగంగా ఈరోజు జిల్లా పరిషత్ హై స్కూల్ ధర్మారం పరీక్షా కేంద్రమును మన జిల్లా కలెక్టర్ సత్య శారద పరీక్షి ంచారు. పరీక్షలు నిర్వహించే ఉపాధ్యాయులతో పరీక్ష వ్రాస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, విద్యార్థులు మాస్ కాపీకి పాల్పడకుండా చూడాలని, విద్యార్థులు పరీక్షలు సహజ పరిజ్ఞానంతో వ్రాసే విధంగా "మోటివేట్ "చేయాలనిఇన్విజిలేటర్లకు సలహాలు ఇచ్చారు. అందుకు మీ వంతు బాధ్యత మీరు నిర్వహించాలని కోరారు.

# కేయూ మాజీ వీసీ ఆచార్య లింగమూర్తి పరమపదించారు

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 14 ప్రభాతవార్త :**



కాకతీయ విశ్వవిద్యాలయం ఎకనామిక్స్ విభాగానికి చెందిన విశ్రాంత ఆచార్యులు, మాజీ వైస్ చాన్సలర్ ఆచార్య ఎన్.లింగమూర్తి (75) శనివారం హన్మకొండలోని భీమారం వద్ద ఉన్న తన స్వగృహంలో కన్నుమూశారు. గత కొద్ది నెలలుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆచార్య లింగమూర్తి నవంబర్ 2007 నుండి నవంబర్ 2010 వరకు కాకతీయ విశ్వవిద్యాలయ 10వ వైస్ చాన్సలర్గా సేవలందించారు. తన విద్యాసేవల్లో భాగంగా విశ్వవిద్యాలయంలో క్యాంపస్ కళాశాల ప్రిన్సిపల్గా, యూజీసీ యూనిట్ సమన్వయాధికారిగా, దూరవిద్యా కేంద్ర సంచాలకుడిగా, ఎకనమిక్స్ విభాగాధిపతిగా, సోషల్ సైన్సెస్ విభాగాల డీన్గా, పరీక్షల నియంత్రణ అధికారిగా, అలాగే ఖమ్మం పీజీ కళాశాల ప్రిన్సిపల్గా వివిధ హోదాల్లో పనిచేశారు. 2011 సంవత్సరంలో ఆయన ఉద్యోగ విరమణ చేశారు. ఆయనమృతిపై కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, విశ్రాంత ఉద్యోగుల సంఘ ప్రతినిధులు ఆచార్య ఏ.సదానందం, ఆచార్య సురేష్ లాల్, ఆచార్య రవీందర్, ఆచార్య సమ్మయ్య, ఆచార్య వెంకటనారాయణ, ఆచార్య నరసింహచారి, ఆచార్య పి.శ్రీనివాసరావు, మాజీ రిజిస్ట్రార్ ఆచార్య ఏ. శంకరయ్య, ఆచార్య ఏం. సారంగపాణి తో పాటు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆచార్య లింగమూర్తి కి భార్యతోపాటు ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. ఆయన అంత్యక్రియలు 15న ఆదివారం ఉదయం 11.00 గంటలకు హన్మకొండలోని పోచమ్మకుంట వద్ద నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# జాయింట్ డైరెక్టర్ డా. టివి. రామారావుకు ఘన నివాళులు

## యాభైవేల చెక్కును అందజేసిన వెటర్నరీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు

**వరంగల్ బ్యూరో మార్చి 14 ప్రభాతవార్త**



తెలంగాణ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ టి.వి. రామారావు మరణం పశు సంవర్ధక శాఖ ఉద్యోగులకు తీరని లోటని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాము అన్నారు. ఇటీవల కాలం చేసిన టి.వి. రామారావు పెద్దకర్మకు నయీమ్ నగర్ లోని వారి స్వగృహంకు ఉమ్మడి వరంగల్ సభ్యులు పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించి యాభై వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు పశు వైద్య పశు సంవర్ధకశాఖకు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలం ఉమ్మడి వరంగల్ జిల్లా జాయింట్ డైరెక్టర్ గా దివంగత డాక్టర్ టి.వి రామారావు పనిచేయడం గొప్ప విషయం అన్నారు. జరిగింది. అయన మృతి పశు వైద్య పశు సంవర్ధక శాఖకు తీరనిలోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ వెటర్నరీ అసోసియేషన్, ఉమ్మడి వరంగల్ జిల్లా 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వెటర్నరీ అసోసియేషన ఉమ్మడి జిల్లా ట్రెజరర్ డాక్టర్ బాలాజీ, ఉపాధ్యక్షులు డాక్టర్ మురళీధర్ రావు, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రవీందర్, రిటైర్డ్ ఎ.డి హరనాథ రావు, రిటైర్డ్ డాక్టర్ నరసయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సారంగపాణి, డాక్టర్ వెంకట్ రాజు, డాక్టర్ తిరుపతి ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# డిజిటల్ కేబుల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా కమటం వేణుగోపాల్

**వరంగల్ సిటీ మార్చి 14 ప్రభాతవార్త**



తెలంగాణ డిజిటల్ కేబుల్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా కమటం వేణుగోపాల్ నియామకం అయ్యారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రకటించిన జిల్లా కమిటీలో వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఎ1టీవీ మీడియా ఛానల్ కమటం వేణుగోపాల్ అధికారికంగా నియామక పత్రం అందజేశారు. 13032026 నుండి రెండు సంవత్సరాల కాలం పదవిలో కొనసాగుతారని తెలంగాణ డిజిటల్ కేబుల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాచర్ల గోపి ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాచర్ల గోపి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కమటం వేణుగోపాల్ కు శుభాకాంక్షలు తెలిపారు. కేబుల్ ఛానల్ వ్యవస్థలో పనిచేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకి అందవలసిన పథకాలు అందించే విధంగా కృషి చేయాలని సూచించారు.

# ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**గార్ల, మార్చి14, ప్రభాతవార్త:**

తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు గార్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం 18వేలు ఇవ్వాలని, ఎన్హెచ్ఎం నిధులు కేటాయించాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, పల్స్ పోలియో, పరీక్షల డ్యూటీల డబ్బులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాణి, కళావతి, యశోద, అన్నపూర్ణ, కౌసల్య, భద్రమ్మ, ఉమ, లక్ష్మి, భద్రమ్మ, అంజమ్మ, రమాదేవి, సుజాత, దేవి, ఆశకుమారి, నమ్మి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కందునూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# మెడిసిన్ విద్యార్థిని గాయత్రీకి రూ.ఒకలక్ష ఆర్థికసాయం

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 14 ప్రభాతవార్త :**

వాసవి విద్యసేవ సమితి నుంచి మెడిసిన్ విద్యార్థిని గాయత్రికి రూ.ఒకలక్ష ఆర్థిక సహాయం వరంగల్ గిర్మాజిపేటలోని వాసవి విద్యసేవ సమితి పరపతి సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య విద్యార్థిని వీర్లపాటి గాయత్రికి మెడిసిన్ విద్యాభ్యాసం కోసం అందజేసినట్లు సంఘ అధ్యక్షుడు శ్రీరామ్ భిక్షపతి తెలిపారు. నల్గొండ జిల్లా ఆకారం గ్రామానికి చెందిన వీర్లపాటి ఉమా – వేకన్న దంపతుల కుమార్తె వీర్లపాటి గాయత్రికి ములుగు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు లభించింది. ఫీజుల నిమిత్తం ఆర్థిక సహాయం కోరుతూ ఆమె కుటుంబ సభ్యులు వాసవి విద్యసేవ సమితిని సంప్రదించగా, కార్యవర్గ సభ్యులు వారి ఆర్థిక పరిస్థితి తదితర అంశాలను పరిశీలించిన అనంతరం రూ.1లక్షను చెక్కు రూపంలో



అందజేశారు. ఈ కార్యక్రమం శనివారం సంఘ కార్యాలయంలో నిర్వహించబడింది. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సత్యనారాయణరావు, శ్రీరామ్ సతీష్, కేయూ పిఆర్వో అసిస్టెంట్ రిజిస్ట్రార్ డా.పృధ్విరాజు వల్లల,వీరన్న, శ్రీకాంత్, ప్రసాద్, వైద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు శ్రీరామ్ భిక్షపతి మాట్లాడుతూ తమ సంస్థ ఇప్పటివరకు ఇరువై నాలుగు మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిందని, వారి చదువు పూర్తయ్యేంతవరకు అవసరమైన సహాయాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

# సాగునీరు - విద్యుత్ సరఫరాపై కలెక్టర్ సమీక్ష

**- రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లాలో పంటల పరిస్థితి, సాగునీటి అందుబాటు, విద్యుత్ సరఫరా అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి పారుదల, ఎన్‌పీడీసీఎల్, వ్యవసాయశాఖ అధికారులతో కలిసి జిల్లాలో సాగులో ఉన్న పంటల స్థితిగతులను కలెక్టర్ వివరంగా చర్చించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం సాగులోఉన్న పంటలకు తగినవిధంగా సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నీటి వనరులు/నీటి వినియోగ నిర్వహణ ప్రణాళికలను



సిద్ధంచేసి అందించాలని, ఆయకట్టుల పరిధి, కాలువల సామర్థ్యం వంటి వివరాలను సమర్పించాలని నీటిపారుదలశాఖ అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా నిరంతరంగా అందించాల్సిందిగా ఎన్‌పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వ్యవసాయ అధికారులు గ్రామస్థాయిలో పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన



సాంకేతిక సూచనలు అందించాలన్నారు. రైతులకు అవసరమైన సహాయం అందించేందుకుగాను అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, వారానికి రెండు రోజులు తప్పనిసరిగా సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో డీఏఓ అంబికా సోనీ, నీటిపారుదల ఎస్ఈ సీతారాం, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## ప్రతీ కార్యకర్తకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ



బచ్చన్నపేట, మార్చి 14 ప్రభాతవార్త :

ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపూరి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని నారాయణపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఉప సర్పంచ్ జంగిటి లక్ష్మయ్యకు గుండె సంబంధిత వ్యాధితో ఆస్పత్రిలో చికిత్సనిమిత్తం చేరారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న నాగపురి కిరణ్ కుమార్‌గౌడ్ ఎల్‌వోసి ద్వారా రూ. 2.50లక్షలు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు ప్రభుత్వ సహాయం అందించడం ద్వారా వారు ఆరోగ్యంగా కోలుకోని సంతోషంగా ఉండడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మండల ఆధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ స్వప్న శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకుడు నల్లగొని బాలకిషన్ గౌడ్, ఎస్సీసెల్ స్టేట్ కన్వీనర్ జంగిటి నరేష్, మాజీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు నల్ల మహేందర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇస్మాయిల్, ఎస్టీసెల్ అధ్యక్షుడు కూరాకుల రవి, మాజీ ఎంపీటీసీ మహబూబ్, నక్కవానిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు కన్రాజ్ రవీందర్, నాయకులు బాలకిషన్ గౌడ్,ఎండి గౌస్, మేకల ఉపేందర్ రెడ్డి, దేవరకొండ రమేష్, పెనువెల్లి వెంకటేష్, మ్యకల రమేష్, బొట్టు, గణపతి, మండల ఉపాధ్యక్షులు పరదే సత్తయ్య, గ్రామశాఖ ఉపాధ్యక్షులు ఉపచారి, వార్డు సభ్యులు జంగిటి సురేష్, జంగిటి సుధాకర్, లాస్య శ్రీకాంత్, గ్రామనాయకులు జంగిటి రవి, తిరుపతిరెడ్డి, బుచ్చిరెడ్డి, చంద్రారెడ్డి, గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తొలి రోజు పది పరీక్ష ప్రశాంతం

మునగాల, మార్చి 14, ప్రభాతవార్త :

తొలి రోజు పది పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల మండల కేంద్రంలో రెండు సెంటర్లలో 349 మంది విద్యార్థులు హాజరుకానుండగా 347 మంది విద్యార్థులు పరీక్షలు హాజరైనట్లు ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు. రెండు సెంటర్ల వద్ద ప్రశాంత వాతావరణంలో పోలీస్ బందోబస్తు చేపట్టినట్టు తెలిపారు.

# గ్యాస్ సరఫరాలో అసత్యప్రచారాలు నమ్మొద్దు..

**- సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవు**

**- జిల్లా ప్రజలు ఆందోళన చెందవద్దు**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ బెన్షాలోమ్, ఇతర సంబంధిత అధికారులతో కలిసి గ్యాస్ సరఫరాపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా స్థాయి గ్యాస్ సరఫరా పర్యవేక్షణ కమిటీ (డీఎల్ఈఎస్ఎంసీ) శనివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 12గ్యాస్ ఏజెన్సీల పరిధిలో లక్షా అరవైవేల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని, డిమాండ్‌కు అనుగుణంగా సంబంధిత ఏజెన్సీల వద్ద వినియోగదారులకు సరిపడా గ్యాస్‌సిలిండర్లు నిల్వలో సిద్ధంగా ఉన్నాయన్నారు. అనవసరంగా ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మవద్దని, ప్రజలెవరూ కూడా ఆందోళన చెందవద్దు అని, డిమాండ్‌కు అనుగుణంగా గ్యాస్‌లభ్యత ఉందని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పౌరసరఫరాల విజిలెన్స్ కమిటీ సభ్యులు నిత్యంగ్యాస్ డీలర్లవద్ద ఉన్న నిల్వలను గమనిస్తూ ఉండాలని, వినియోగదారులతోపాటు ఆసుపత్రులకు,



విద్యాసంస్థలకు, ప్రభుత్వ సంస్థలకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. హోటళ్ళు, రెస్టారెంట్లలో కమర్షియల్ సిలిండర్ మాత్రమే ఉపయోగించాలని, డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సూచనల ప్రకారం అర్బన్ ప్రాంతాల్లో 25రోజుల వ్యవధి, అలాగే రూరల్ ప్రాంతాల్లో 45రోజుల వ్యవధి అనంతరం మాత్రమే గ్యాస్ బుక్ చేసుకోవాలని వివరించారు. అదే విధంగా అక్రమగ్యాస్ తరలింపుపై సమాచారం అందించేందుకు గాను కలెక్టరేట్‌లో హెల్ప్‌లైన్ నంబర్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్యాస్ డెలివరీ చేసే సమయంలో డెలివరీ బాయ్‌కి ఓటీపీ చెప్పి సహకరించాలని, వారి విధులకు ఎవరైనా ఆటంకం కలిగించినట్లయితే, అలాంటి వినియోగదారులపైన కూడా చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. ఎల్పీజీ వినియోగదారులు తప్పనిసరిగా కేవైసీ పూర్తిచేసుకోవాలని,



గ్యాస్ఏజెన్సీల వద్ద, ఆన్లైన్లో కానీ గ్యాస్ కంపెనీ అధికారిక వెబ్సైట్ (లేదా) యాప్‌లో గ్యాస్ సిలిండర్ పంపిణీ సమయంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల వద్ద కేవైసీ పూర్తి చేసుకోవచ్చని సూచించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్‌సరఫరాలో ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని, సోషల్ మీడియా, వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే తప్పుడు ప్రచారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటి వార్తలను నమ్మవద్దని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, జిల్లా పౌరసరఫరాల అధికారి సరస్వతి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు రవీందర్, హసీనా బేగం, విక్రమ్, డీఏఓ అంబికా సోనీ, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డీడబ్ల్యూఓ కోదండరాములు, ఇతర సంబంధిత అధికారులు, గ్యాస్ డీలర్ల సంఘం ప్రెసిడెంట్, సభ్యులు, డిస్ట్రిబ్యూటర్‌లు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**- పరీక్షలను ఆకస్మిక తనిఖీచేసిన కలెక్టర్**

జనగామ టౌన్, మార్చి 14 ప్రభాతవార్త :

జనగామ జిల్లాలోని 39కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ అత్యంత పకడ్బందీగా ప్రశాంత వాతావరణంలో శనివారం ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 6441మంది విద్యార్థులకు గాను 3108మంది బాలురు, 3333మంది బాలిక విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా అందులో ఇద్దరు విద్యార్థులు ఒకరు బాలురు, మరొక బాలిక గైర్హాజరు కాగా, 6439మంది (99.97శాతం) విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

**- పరీక్షా కేంద్రాలవారీగా అధికారుల తనిఖీలు..:**

జనగామ జిల్లాకేంద్రంలోని సెయింట్ మేరీస్ స్కూల్, ధర్మకంచలోని జడ్పీహైస్కూల్‌లో



జరుగుతున్న పదవ తరగతి పరీక్ష నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా పరీక్ష గదుల్లో విద్యార్థుల సీటింగ్ అమరికను, సిబ్బంది హాజరును ఆయన పరిశీలించారు. పరీక్షాకేంద్రాల వద్ద 144సెక్షన్ విధింపు, బయటి వ్యక్తుల ప్రవేశంపై నిషేధం, సీసీటీవీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ వంటి కఠినచర్యలు పాటించాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు తాగునీరు, ఫ్యాన్లు, డెస్కులు, సరైన వెలుతురు ఉండేలా చూడాలని, వేసవి తీవ్రత కారణంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని వారికి ధైర్యం కల్పించారు. ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు పేరు



తీసుకరావాలని ఆకాంక్షించారు.

అదేవిధంగా పదవ తరగతి పరీక్షల రాష్ట్ర అబ్జర్వర్ జనార్దన్‌రావు జిల్లాలోని ఆరు పరీక్షా



కేంద్రాలను సందర్శించి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాలోని జఫర్‌గడ్‌లోని జడ్పీహెచ్ఎస్, టీజీఎంఎస్ పాఠశాలలో, పాలకుర్తిలోని జడ్పీహెచ్ఎస్ – ఎ అండ్ బి కేంద్రాలు, అలాగే పాలకుర్తి టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ – ఎ అండ్ బి కేంద్రాలను తనిఖీచేశారు. అలాగే ఏసీజీఈ టి.రవికుమార్ జనగామ జిల్లాలోని ఐదు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. సెయింట్ మేరీస్ హైస్కూల్‌లోని రెండు కేంద్రాలు, సాన్‌మారియా హైస్కూల్, సెయింట్‌పాల్స్ హైస్కూల్, ఏకశిల హైస్కూల్ పరీక్షా కేంద్రాలను తనిఖీచేశారు. అదేవిధంగా ఫ్లయింగ్‌స్క్వాడ్ రెండు టీమ్‌లు జిల్లావ్యాప్తంగా 23పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్లుగా జిల్లావిద్యాశాఖ అధికారులు తెలిపారు.

# పట్టణ ప్రకృతి వనాన్ని పరిశీలించిన చైర్మన్

నర్సంపేట, మార్చి 14,(ప్రభాతవార్త)

ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే దొంతి ఆదేశానుసారయానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్, ఫిల్టర్ బెడ్, పట్టణం ప్రకృతి వనంను శనివారం సందర్శించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ పెండం లక్ష్మి రామానంద్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రకృతి వనాల ద్వారా పట్టణాల్లో కాలుష్యాన్ని తగ్గించి,ప్రజలకు స్వచ్ఛమైన గాలిని,ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. వీధి కుక్కలు, వాటి పిల్లల జనాభాను శాస్త్రీయంగా నియంత్రించడానికి, రేబీస్ వ్యాధిని అరికట్టడానికి యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను త్వరలో నర్సంపేట పట్టణంలో ప్రారంభించబోతున్నామని, జంతువులకు స్టెరిలైజేషన్, యాంటీరేబీస్ టీకాలు వేసి,తిరిగి అదే ప్రాంతంలో వదిలేయడం జరుగుతుందని తద్వారా జంతువుల సంక్షేమానికి,మానవజంతు సంఘర్షణలను తగ్గించడానికి ఉత్తమ మార్గం అని అన్నారు. వేసవి కాలంలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రజలందరికీ తాగునీరు అందించడానికి



మున్సిపల్ యంత్రాంగంతో తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందుగానే ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తాలు, మున్సిపల్ కౌన్సిలర్స్ 4వ వార్డు బీరం భరత్ రెడ్డి,22వ వార్డు బాణాల ప్రసన్న శ్రీనివాస్,17వ వార్డు అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.




## పదవ తరగతి పరీక్షల కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.శనివారం వరంగల్ జిల్లా లోని నర్సంపేట జెడ్పిహెచెస్



బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌలిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్ తో లోనికి ఎవ్వరిని అనుమతించవద్దని, డిఇఒ, చీఫ్ సూపరింటెండెంట్ ల నుండి పరీక్షా విధుల్లో ఉన్న అందరిని, వైద్య శిబిర వైద్య సిబ్బందితో సహ ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేసి అనుమతించాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ వెంట చీఫ్ సూపరింటెండెంట్ తదితరులు ఉన్నారు.

# ప్రతిపక్ష పార్టీ సర్పంచ్‌లపై వివక్ష చూపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఖానాపురం మార్చి 14, ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో లేబర్ కాంపోనెంట్ మెటీరియల్ పనులను అధికార పార్టీ గ్రామ సర్పంచ్‌లకు కేటాయించడం అన్యాయమని ఇది కేవలం ప్రతిపక్ష పార్టీ సర్పంచ్‌లపై వివక్ష చూపడమే అని ఖానాపురం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మాద్రోజు వెంకన్న అన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ పనులను కేవలం అధికార పార్టీ సర్పంచులకు ఇవ్వడంపై నిరసిస్తూ నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూఖానాపురం మండలంలోని కొన్ని గ్రామపంచాయతీలకే ఉపాధి హామీ పథకం నిధులు కేటాయించడం వెనుక మతలబు ఏంటో అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు.కేవలం అధికార పార్టీ గెలిచిన సర్పంచ్ల గ్రామాలకి నిధులు కేటాయించడం ఎంతవరకు సమంజసమనిగ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద పనులు చేసిన కూలీల శ్రమను దూసుకెళ్లి పక్క గ్రామానికి కట్టబెట్టడం పద్ధతి కాదంటూ మండిపడ్డారు.ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఈజీఎస్ పీడీ స్పందించి వెంటనే లేబర్ కాంపోనెంట్ కింద గ్రామాల వారిగా పనులు చేసిన శాతాన్ని గుర్తించి 60:40 ప్రకారం పనులను గ్రామాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ సర్పంచుల ప్రతినిధులు భానోత్ వీరన్న, బాదరపోయిన నరేష్, బాధవత్ జ్యోతి బాలకిషన్, ఆబోతు శ్రీలతఅశోక్, లకావత్ వసంతప్రవీణ్, కూస రమ లింగమూర్తి, గొంది సుజాత నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



నర్సంపేట, మార్చి 14, ప్రభాతవాం

నర్సంపేట పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని మున్సిపల్ చైర్ పర్సన్ పెండం లక్ష్మి రామానంద్ అన్నారు. శనివారం20వ వార్డులో పర్యటించి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే దొంతి సహకారంతో 20వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను, పారిశుద్ధ్యం,వీధి దీపాలు,మెరుగైన రోడ్లకై డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి పట్టణ రూపురేఖలను మారుస్తామన్నారు. వార్డు కౌన్సిలర్స్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయాలని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని కోరారు..ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంధం నరేందర్, స్థానిక వార్డు కౌన్సిలర్ శ్రీరామోజు రోజా రాణి, 19వ వార్డు కౌన్సిలర్ ఎలుకంటి విజయ్,17వ కౌన్సిలర్ అయూబ్ ఖాన్,కాంగ్రెస్ నాయకులు బైరి మురళి, బైరి కృష్ణ,శివ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు



దుగ్గొండి, మార్చి 14, ప్రభాతవార్త

మండల కేంద్రంలో పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైందని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం దుగ్గొండి హైస్కూల్‌లో పదో తరగతి వార్షిక పరీక్షలు రాసే విద్యార్థులు 159మందికి వంద శాతం హాజరైనారు. మల్లంపల్లి హైస్కూల్‌లో పదో తరగతి సెంటర్‌లో 121 మంది వందశాతం హాజరైనారు. రెండు సెంటర్లలో ప్రశాంతంగా పది పరీక్షలు జరిగాయన్నారు. రెండు సెంటర్లలో 280మంది విద్యార్థులు హాజరైనారు. ఈ సెంటర్‌లో డీవో రమేష్, సిఎెచ్ ఎలుగొండ రామస్వామి, 9మంది ఇన్విజిలేటర్లు, మల్లంపల్లి సెంటర్‌లో డీవో శ్రీధర్‌బాబు, సిఎస్ భార్గవి, 7గురు ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించారు.

## గ్రీన్ స్టార్ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభం

నర్సంపేట, మార్చి 14, ప్రభాతవార్త



పట్టణంలోని గ్రీన్ స్టార్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో న్యూరాలజీ, యూరాలజీ విభాగాలకు ఆరోగ్యశ్రీ సేవలను న్యూరాలజీ విభాగం డాక్టర్ అమృత్ రెడ్డి, డా చరణ్, యూరాలజీ విభాగం డాక్టర్ రఫీ, అజ్మల్ గ్రీన్ స్టార్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లెక్కల విద్యసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యూరో విభాగంలో రక్తం గడ్డ కట్టడం, పక్షవాతం లాంటి జబ్బులకు న్యూరోలో, కిడ్నీలో రాళ్లు ఇన్ఫెక్షన్ మూత్ర సంబంధిత వ్యాధులు ఆరోగ్యశ్రీలో వర్తిస్తాయని నర్సంపేట నియోజకవర్గంలో ఆరోగ్యశ్రీలో ఈ విభాగాలు రావడం ఈ ప్రాంత పేద మధ్యతరగతి కుటుంబాలకు ఖరీదైన కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సర్జన్ డాక్టర్ బాలరాజు, చెస్ట్ ఫిజీషియన్ డాక్టర్ రాహుల్, పదాల రేడియాలజిస్ట్ డాక్టర్ హఫీజ్, ఆరోగ్య మిత్ర కుమార్,9 వార్డు కౌన్సిలర్ రాయిడి కీర్తి దుష్యంత్ రెడ్డి, 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చెన్నారావుపేట,మార్చి 14, ప్రభాతవార్త



మండలంలోని భోజేరువు గ్రామానికి చెందిన బాధితుడు బిఆర్ఎస్‌వీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు పిల్లల నాగరాజుని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శనివారం పరామర్శించారు. నాగరాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరికి అనారోగ్యానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వారి ఇంటికి వచ్చి పరామర్శించారు. వీరి వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న, ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి, ఉప సర్పంచ్ పిండి ఎల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు గడ్డల బిక్షపతి, బి ఆర్ఎస్ పార్టీ వార్డ్ మెంబర్స్‌మంగుబోయిని రాజు, రాధారపు శ్రీనివాస్, కాసాని మహేందర్, మాలోతు బాలు తదితరులు పాల్గొన్నారు.

## నాగమయ్య దేవాలయానికి భూమిపూజ

చెన్నారావుపేట, మార్చి 14, ప్రభాతవార్త



మండలంలోని లింగాపురం గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన నాగమయ్య దేవాలయానికి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తొప్పేట రమేష్ ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. గ్రామానికి చెందిన గుర్రం సాంబయ్య బుచ్చమ్మ దంపతులు దేవాలయం నిర్మాణానికి స్థలం ఇవ్వగా మాజీ సర్పంచ్ తల్లి అయిన తొప్పేట లక్ష్మి జ్ఞాపకార్థం తన సొంత ఖర్చులతో దేవాలయం నిర్మించడానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో లింగాపురం సర్పంచ్ పురం అనిత రాంబాబు,చిన్న గురిజాల సర్పంచ్ రాగిరి కమలాకర్,విభూది శివకుమార్,మాజీ సర్పంచులు మందాటి కుమారస్వామి, అమిరెడ్డి శంకరయ్య,మాజీ ఎంపీటీసీ అజ్మీర నంద్యా నాయక్,మాజీ సొసైటీ వైస్ చైర్మన్ మేరుగు యాకయ్య,దుంకదువ్వ రంజిత్,గోపతి కొమురయ్య,తలబోయిన రాజు,వెంగళదాసు రామ్మూర్తి,లక్ష్మినారాయణ, ఎలుగోయ అశోక్,ఇందూరి రాజు,ముత్యాల శ్రీనివాస్,నామోజు భాస్కర్,బ్రహ్మచారి,రాయరాకుల కర్ణాకర్,కారోబార్ లచ్చన్న,ఎఫ్ఏ రమేష్ శివకృష్ణ చారి,కౌశిక్,గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులకు ఆశీర్వదించిన పెద్ది



దుగ్గొండి, మార్చి 14, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన బూరుగు బిక్షపతి రజిత దంపతుల కుమార్తె సాత్విక్ ఈశ్వర్ వివాహము గిర్నిబావి జిఆర్‌బి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగింది. ఈ వివాహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నూతన దంపతులను ఆశీర్వదించి అక్షింతలు వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, సర్పంచ్‌లు కామిశెట్టి ప్రశాంత్, శంకేషి కమలాకర్, నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, కూస రమేష్, పల్లాటి కేశవరెడ్డి, రమేష్, కూస సుమన్, తొగరు వెంకటేశ్వర్లు, గుండెకారి రవికుమార్, కక్కెర్ల ప్రమోద్, గుండెకారి రంగారావు పల్లె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ కాలేజియేట్ టోర్నమెంట్ ఉత్సాహంగా ప్రారంభం

ఎడ్యుకేషన్ కేయు, మార్చి 14, ప్రభాతవార్త :



కిట్స్ వరంగల్ ప్రాంగణం లో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం, కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ !! సైన్స్ (కిట్స్) వరంగ ల్ 2026 మార్చి 14 మరియు 15 తేదీలలో రెండు రోజుల పాటు "ప్రొఫెషనల్‌కాలేజియేట్ టోర్నమెంట్‌కిట్స్ ట్రోఫీ2026 పురుషులు మరియు మహిళల కోసం కిట్స్ వరంగల్ ప్లే ఫీల్డ్స్ లో నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంని ముఖ్య అతిథి ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ పరస్పర విశ్వాసంతో స్నేహం సోదరభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. వైద్య ఇంజనీరింగ్ కళాశాలలతో సహ వృత్తిపరమైన విద్యార్థి సమాజానికి ఆటలు మరియు క్రీడలు విద్యా విషయాలతో సమానంగా అవసరమైన మరియు డైనమిక్ కార్యకలాపాలు. సమగ్ర లక్ష్యాల అభివృద్ధిని సాధించడానికి విద్యార్థులు శారీరక కార్యకలాపాల్లో పాల్గొనాలి అని అన్నారు. మహిళా పురుషుల క్రీడాకారులు పలు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్షీ ్మకాంత రావు,కోశాధికారి పి.నారాయణరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే !! కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీ, వి. సతీష్ కుమార్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం కార్యనిర్వాహక అధ్యాపక బృందంను, విద్యార్థి సమన్వయకర్తల బృందాన్ని కిట్స్ ట్రోఫీని నిర్వహించినందుకు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ !! పిఆర్‌ఓ డాక్టర్ డి. ప్రభాకరా చారి, అన్ని డీన్‌లు, అన్ని అధిపతులు, పిఇడి ఫ్యాకల్టీ వెంకటస్వామి, మహేష్, నాగరాజు, అధ్యాపకులు, సిబ్బంది మరియు కిట్స్ వరంగల్ స్పోర్ట్స్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# నీరుకుళ్ళలో వివాహ వేడుకకు హాజరైన ఇనుగా

ఆత్మకూరు ప్రభాతవార్త, మార్చి 14:



హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనుగా వెంకట్ రామ్ రెడ్డి శనివారం నీరుకుళ్ల గ్రామంలో జరిగిన వివాహ వేడుకకు హాజరయ్యారు. ఆత్మకూరు గ్రామ మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు తమ్ముడు మరియు నీరుకుళ్ల గ్రామానికి చెందిన శనిగరపు సదయ్య కుమార్తె వివాహం సందర్భంగా వధువు ఇంటికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వధూవరులకు పెళ్లి శుభాకాంక్షలు తెలియజేసి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .

# గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం

## సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

రామగిరి ప్రభాతవార్త:

గ్రామాభివృద్ధికి తన వం తుగా పూర్తి సహకారం అంది స్తామని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపం చాయతీ పాలకవర్గ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో పలు అభివృద్ధి పనులను తీర్మానించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవల్లిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, ఫ్పున్న మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్ ,కారోబర్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాయపర్తిలో బెల్ట్ షాప్ ల జోరు సిండికేట్‌గా మారిన వైన్ షాపులు

రాయపర్తి ప్రభాతా వార్త మార్చి14



మద్య ప్రియుల జేబు కు చిల్లు బెల్ట్ షాపుల వల్ల యువత జీవితం నాశనం...!తల్లిదండ్రుల ఆవేదన...!వైన్ షాప్ ల సిండికేట్ బర్గతం...!అబ్కార్ నిబంధనలు బేఖాతరు. గ్రామాలకు స్టిక్కర్ తో మద్యం సరఫరా.ప్రశ్నించిన వారిపై భౌతిక దాడులు.అబ్కార్ అధికారుల మోనం ఎందుకు? అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా?వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు బహిరంగంగానే, కొనసాగుతున్నాయన్న ఆరోపణలువినిపిస్తున్నాయి. ఇటీవల,తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన టెండర్లలో వైన్ షాపులు పొందిన కొందరు నిర్వాహకులు అబ్కార్ నిబంధనలను పూర్తిగా పట్టించుకోకుండా గ్రామాలకు మద్యం సరఫరా చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.మండలంలోని పలు గ్రామాల్లో బెల్ట్ షాపులు విస్తరిస్తూ యువతను మద్యం వ్యసనానికి గురి చేస్తున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. కొందరు వైన్ షాప్ నిర్వాహకులు పరస్పరం సిండికేట్‌గా ఏర్పడి తమ షాపుల స్టిక్కర్‌లతో మద్యం సరఫరా చేస్తూ గ్రామాల్లో విక్రయాలు జరిపిస్తున్నట్లు సమాచారం.గ్రామాల్లో నడుస్తున్న బెల్ట్ షాపుల్లో అదే స్టిక్కర్ ఉన్న మద్యం మాత్రమే అమ్మాలని ఒత్తిడి తెస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇతర షాపుల మద్యం విక్రయిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరింపులు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.ప్రశ్నించిన వారిపై దాడుల ఆరోపణలుఈ వ్యవహారాన్ని ప్రశ్నించిన కొందరు వ్యక్తులపై భౌతిక దాడులు జరిగినట్లు సమాచారం. "మాకు అధికారుల అండదండలు ఉన్నాయి.. ఎవరూ ఏమీ చేయలేరు" అంటూ నిర్వాహకులు బెదిరింపులకు దిగుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో గ్రామాల్లో భయాందోళన వాతావరణం నెలకొంది.యువత భవిష్యత్తుపై ఆందోళగ్రామాల్లో మద్యం సులభంగా అందుబాటులోకి రావడంతో యువతలో చదువుపై నిరక్ష ్యల్లి పెరుగుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకూ బెల్ట్ షాపులు పెరుగుతుండటంతో యువత పెడదారిలో పడుతున్నారని గ్రామ పెద్దలు చెబుతున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక సమస్యలు మరింత పెరిగే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.అబ్కార్ శాఖ మోనం ఎందుకు..?అక్రమ మద్యం విక్రయాలను అరికట్టాల్సి న అబ్కార్ శాఖ అధికారులు మాత్రం మోనంగా ఉండటంపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. బెల్ట్ షాపుల వ్యవస్థపై ప్రత్యేక దాడులు నిర్వహించి అక్రమ మద్యం సరఫరాను వెంటనేనిలిపివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.రాయపర్తి మండలంలో కొనసాగుతున్న ఈ సిండికేట్ వ్యవహారంపై అధికారులు చర్యలు తీసుకుంటారా? లేక మోనంగా చూస్తారా? అన్నది ఇప్పుడు ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

# దేవరంపల్లిలో ఘనంగా ఈద్ వేడుకలు

## పేద ముస్లింలకు దుస్తుల పంపిణీ

కాటారం, మార్చి 14, ప్రభాతవార్త



రంజాన్ (ఈద్ ముబారక్) పర్వదినాన్ని పురస్కరిం చుకుని రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు దేవరంపల్లి గ్రామంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. శీను బాబు సూచనలతో గ్రామంలోని మసీదు వద్ద సుమారు 50 మంది ముస్లిం కుటుంబాలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాగె ఆమెని సురేష్ పాల్గొని మాట్లాడుతూ.. పండుగ పూట పేద ముస్లిం సోదరుల ముఖాల్లో చిరునవ్వు చూడాలన్నదే మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్ష అని పేర్కొన్నారు. కిసాన్ కాంగ్రెస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఓన్న వంశవర్ధన్ రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. మైనార్టీ సోదరులు తమకు అండగా నిలుస్తున్న మంత్రి శ్రీధర్ బాబు గారికి, స్థానిక నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గద్య సమ్మిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు తోటి నారాయణ, అలాగే మసీదు పెద్దలు ఖాళీ పాషా, హలీం పాషా, పాపుజాని, సిరాజుద్దీన్, యూత్ మాజీ అధ్యక్షుడు నంది శశి, లక్ష ్మయ్య మరియు గ్రామ మైనార్టీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. .

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# భూపాలపల్లి ఏరియాలో కార్పొరేట్ సివిల్ జీఎం పర్యటన

భూపాలపల్లి, మార్చి 14, ప్రభాతవార్త



సింగరేణి భూపాలపల్లి ఏరియాలో శనివారం సింగరేణి సంస్థ సివిల్ జీఎం డి. వెంకటేశ్వర్లు విస్తృతంగా పర్యటించారు. సివిల్ డిపార్ట్మెంట్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కేటీకే 6 ఇన్‌క్లైన్ మరియు కేటీకే 5 ఇన్‌క్లైన్ ప్రాంతాలలోని సాండ్ స్టోవింగ్ ప్లాంట్ పనులను, అలాగే 8 ఇన్‌క్లైన్ కాలనీ మరియు రామప్ప కాలనీలోని 750 కే ఎల్ డి సామర్థం గల సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లను పరిశీలించారు."రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, కార్మిక వాడల్లో మరియు పరిసర ప్రాంతాల్లో రక్షి త నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సివిల్ అధికారులకు సూచించారు. నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. అనతరం ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి జీఎం (సివిల్) వెంకటేశ్వర్లు కు మొక్కను అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ పర్యటనలో ఏజీఎం (సివిల్) వి.రవికుమార్ , ఏరియా సర్వే ఆఫీసర్ శైలేంద్రకుమార్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యామ్ సుందర్, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ టీ పోశ మల్లు, ఎస్టేట్ ఆఫీసర్ బబుల్ రాజ్, పర్చేస్ ఆఫీసర్ ప్రదీప్ పాల్గొన్నారు. మరియు ఇతర సివిల్ విభాగపు అధికారులు పాల్గొన్నారు.

# హామీలను నెరవేర్చని ఐఎన్టియుసి

భూపాలపల్లి, మార్చి 14, ప్రభాతవార్త

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా గని కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఐఎన్టియుసి పూర్తిగా విఫలమైందని తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ బడిదల సమ్మయ్య ఆరోపించారు. శనివారం భూపాలపల్లి పట్టణంలోని బ్రాంచి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండేళ్ల క్రితం జరిగిన సింగరేణి ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ అనుబంధ ఐఎన్టియుసి అనేక వాగ్దానాలను చేయడంవలన సింగరేణి కార్మికులు నమ్మి ఓట్లు వేసి గెలిపించడం జరిగిందన్నారు. రెండేళ్లు గడిచిన ఇప్పటివరకు ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ధ్వజమెత్తారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పెద్దగా పెరిగిందని అధికారులు సైతం అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, ఐ ఎన్ టి సి నాయకులకు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో సింగరేణి కార్మికులు ఐఎన్టీయూసీకి తగిన గుణపాఠం చెప్తారని సమ్మయ్య వెల్లడించారు.

# సమాజ శ్రేయస్సే లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

ధర్మసాగర్, మార్చి 14 (ప్రభాతవార్త):




స్టేషన్ ఘన్‌పూర్ ఎంజేపీ బీసీ గురుకుల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పెద్దపెండ్యాల గ్రామంలో ప్రత్యేక సేవా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఏ. వెంకటేశ్వర్లు ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. శిబిరం మొదటి రోజు విద్యార్థులు గ్రామంలో ప్రకృతి పరిశీలనతో పాటు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి గ్రామస్తులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కనుకుల శ్రీనివాస్, సర్పంచ్ తోట నాగరాజు, ఉపసర్పంచ్ కనకం ప్రవీణ్, కార్యదర్శి జి. కృష్ణవేణి, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండుతున్న ఎండలు

**-త్రాగునీటి కోసం అల్లాడుతున్న వానరాలు**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



జిల్లాలో రోజురోజుకు ఎండలు దంచికొడుతున్నాయి. ప్రజలు బయటకు రావాలంటే జంకుతున్నారు. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగడంతో జంతువులకు త్రాగునీరు దొరకక అల్లాడుతున్నాయి. ఎండవేడిమి బారి నుండి కాపాడుకోవడం కోసం జంతువులు చెట్ల నీడల్లో సేద తీరుతున్నాయి. జిల్లాకేంద్రంలోని వానరాలు బయట త్రాగునీరు దొరకక ఒ ఇంటి ఆవరణలో ఉన్న నీటి సంపులో నీరు త్రాగడం వార్త కెమెరాకు చిక్కింది. ప్రతిరోజు ఇదే రీతిలో వానరాలు నీటి కోసం వస్తుండడాన్ని గమనించిన సదరు ఇంటి యజమాని వాటి కోసం ప్రత్యేకంగా సంపులో నీటిని నింపి ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రతిరోజు వానరాలు, పావురాలు మధ్యాహ్న సమయంలో అక్కడకు చేరుకొని తమ దాహార్తిని తీర్చుకొని వెళ్లిపోతున్నాయి. దీంతో జిల్లాలో ప్రజలు జంతువుల దాహార్తిని తీర్చడానికై తమతమ ఇంటి ఆవరణాల్లో నీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని సదరు ఇంటి యజమాని సూచిస్తున్నారు.

## రైతులు పంట వివరాలు నమోదు చేసుకోవాలి

**-వ్యవసాయ అధికారి కే.రాజు**

బయ్యారం,మార్చి14,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని రైతులు యాసంగి సీజన్లో పండించిన పంటల కొనుగోలు త్వరలో ప్రారంభం కానున్నాయని ఈ నేపథ్యంలో వరి, మొక్కజొన్న, వప్పుదినుసులు సాగుచేసిన రైతులు తమ పంటల సాగు వివరాలను పంట నమోదు పోర్టల్లో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కే.రాజు శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. పంటల సాగు వివరాలు నమోదు చేయని రైతుల ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేయడం సాధ్యం కాదన్నారు. రైతులు కొనుగోలు సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందుగానే స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి పంటల వివరాలను నమోదు చేయించుకోవాలని రైతులను కోరారు. బయ్యారంక్లస్టర్ రెడ్యా-8977768200, కంబాలపల్లి క్లస్టర్ ఫయాజ్-8977768201, కొత్తపేట క్లస్టర్ నాగరాజు- 8977768202, తేజస్వి వెంకటాపురం క్లస్టర్-8977768205 ఈ అధికారుల వద్ద రైతులు తమ పంటల సాగు వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు.

## ప్రశాంత వాతావరణంలో పదొవ తరగతి పరీక్షలు

**-జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు శనివారం మహబూబాబాద్ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ తెలిపారు. జిల్లాలో 45పరీక్ష కేంద్రాలు ఉండగా, 8157మంది విద్యార్థులకు గాను 8141మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ఆరుగురు గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రశ్నపత్రాల భద్రత, పరీక్ష నిర్వహణలో పూర్తి జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ భద్రత, త్రాగునీరు, విద్యుత్, ప్రథమ చికిత్స తదితర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలను చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్లు, 20సెంటర్లను తనిఖీ చేసినట్లు తెలిపారు. తనిఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నాయన్నారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు కొనసాగుతున్నట్లు తెలిపారు.

## ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సిసిరోడ్ల పనులు ప్రారంభం

బయ్యారం,మార్చి14,ప్రభాతవార్త:



బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీలో సర్పంచ్ భూక్య ప్రవీణ్నాయక్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజిఎస్ నిధుల నుండి 10లక్షలతో గ్రామంలో సిసి రోడ్లను ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తపేట అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే కనకయ్యకు సర్పంచ్ ప్రవీణ్నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావి వీరభద్రం, మాజీ సొసైటి డైరెక్టర్ సీతారాంరెడ్డి, వార్డు సభ్యులు రాంబాబు, సురేష్, గ్రామపార్టీ అధ్యక్షులు రామ్మూర్తి, పుల్లయ్య, సంతోష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశానికి హాజరైన జన్నారెడ్డి భరత్చందర్ రెడ్డి

మహబూబాబాద్/కురవి,మార్చి14,ప్రభాతవార్త:



కురవి మండలంలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన చెన్నూరు వెంకన్న ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశానికి మహబూబాబాద్ జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం, ఎంపిడివో వీరబాబు, ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ వీరన్ననాయక్, రజినికాంత్, సర్పంచ్ ప్రవీణ్, రాజు, రాములు, అనిల్, బాబు, వీరన్న, మని, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గార్ల,మార్చి14,ప్రభాతవార్త:

గ్రామాల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలను అమలుచేస్తూ ప్రజల అభ్యున్నతి, సంక్షేమమే ప్రజాప్రభుత్వం లక్ష్యం అని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం మండలపరిధిలోని సీతంపేట గ్రామంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. మర్రిగూడెంలో పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మండలకేంద్రంలో బాస్కెట్బాల్ కోర్టు నిర్మాణం, ఐకెపి భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి రామారావుతో అధ్యక్షతన రైతువేదికలో జరిగిన సమావేశంలో రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సబ్సిడిపై విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు అందజేస్తున్నామని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారి శారధ, ఎంపిడివో మంగమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, వడ్లమూడి దుర్గాప్రసాద్, ఝాన్సీలక్ష్మి, సర్పంచ్లు పార్వతిహత్తిరాంనాయక్, వీరునాయక్, రామ్సింగ్నాయక్, రామ్సింగ్ నాయక్, ఉపసర్పంచ్ జరీనా బేగం, నాయకులు వెంకటరెడ్డి, నాగేశ్వరరావు, కృష్ణగౌడ్, పల్లా నర్సయ్య, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ధరఖాస్తు చేసుకున్న అందరికి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి

**-బిఆర్ఎస్ మండలపార్టీ ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న**

బయ్యారం,మార్చి14,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో అమలుకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పెన్షన్ల కోసం ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేయాలని బిఆర్ఎస్ బయ్యారం మండల ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే వృద్ధాప్య, వితంతు, వికలాంగ, ఒంటరి మహిళల, గీత కార్మికులు నూతన పెన్షన్లకై ధరఖాస్తు చేసుకున్నారని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు పెన్షన్ల కంటే 2వేలు అదనంగా పెంచి మంజూరు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 28నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు నూతన పెన్షన్లు మంజూరి చేయకపోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## బయ్యారానికి చెందిన గౌడ ప్రజాప్రతినిధులకు సన్మానం

బయ్యారం,మార్చి14,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన గౌడ ప్రజాప్రతినిధుల సన్మాన ఉత్సవంలో భాగంగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బయ్యారం గౌడ సామాజిక వర్గానికి చెందిన 3వ వార్డు సభ్యులు వల్లల కల్పనగౌడ్, 5వ వార్డు సభ్యులు కత్తి రమేష్ రాజాగౌడ్ లను హైకోర్టు న్యాయవాది నలమాస కృష్ణ చేతుల మీదుగా శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్రాజా గౌడ్ మాట్లాడుతూ గౌడ సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులను సన్మానించడం ఆనందదాయకం అన్నారు. గౌడ సమాజం ఐక్యతతో ముందుకు సాగి రాజకీయ, సామాజిక రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు. బండి దీపక్గౌడ్, గునిగంటి కమలాకర్గౌడ్, చిత్తనూరి శ్రీనివాస్గౌడ్, బాలగాని నవీన్గౌడ్, బెల్లంకొండ శ్రీనివాస్గౌడ్, కుర్ర శ్రీనివాస్, సాయి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

చిన్నగూడూరు,మార్చి14,ప్రభాతవార్త:

చిన్నగూడూరు మండలకేంద్రంలో ప్రశాంతవాతావరణంలో పదవ తరగతి పరీక్షలు శనివారం ప్రారంభమైయ్యాయి. మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల, కస్తూర్బా పాఠశాల, మండలంలోని జయ్యారం, ఏల్లంపేట, వి.ఎస్ లక్ష్మిపురం, పర్వతగిరి పాఠశాలలకు చెందిన 229మంది విద్యార్థులకు గాను 229మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్రావు తనిఖీ చేసినట్లు తెలిపారు.



## నకిలీ కలుపు మందుతో వరి పంటకు నష్టం....

తొర్రూరు మార్చి 14 ప్రభాతవార్త

నకిలీ కలుపు మందు పిచికారి చేయడంతో వరి పంటకు నష్టం వాటిల్లిన ఘటన జిల్లా పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై బాధితులు శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా చైర్మన్ వింజమూరి సుధాకర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు....మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బోడా తండాకు చెందిన రైతు బోడ రామ్ సింగ్ తనకున్న 5 ఎకరాల పొలంలో వరి పంట వేశాడు. కలుపు నివారణ నిమిత్తం తాజాగా మహబూబాబాద్ లోని శ్రీ రాజరాజేశ్వరి ఎరువుల దుకాణంలో కలుపు మందు కొనుగోలు చేసి ఐదు ఎకరాల్లో పిచికారీ చేశాడు. కలుపు నివారణ జరగకపోగా వరి గింజ పోసుకునే దశలోనే పూర్తిగా



ఎండిపోయింది. నకిలీ కలుపు మందు పిచికారి చేయడం వల్ల రూ.3 లక్షల నష్టం వాటిల్లిందని రైతు కన్నీరు మున్నీరయ్యాడు. తనకు జరిగిన అన్యాయంపై తగు న్యాయం చేయాలని డిసిఐసి చైర్మన్ ను కోరారు. ఈ సందర్భంగా డిసిఐసి జిల్లా చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ... లైసెన్స్ లేని దుకాణదారులు లేదా డీలర్ల వద్ద పురుగు మందులు కొనుగోలు చేయకూడదన్నారు. కొనుగోలు చేసిన మందులకు బిల్లులు తప్పకుండా తీసుకోవాలని, పురుగు మందు డబ్బాపై లేబుల్ ఉందో లేదో గమనించాలన్నారు. లేబుల్ లేనివాటిని కొనుగోలు చేయవద్దని, లేబుల్ తో పాటు సీసాపై ప్రకటించిన పేరు, మందు శాతం, పరిమాణం, విష ప్రభావాన్ని సంబంధించిన సూచనలు, పిచికారీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గమనించాలన్నారు. బాధిత రైతుకు నష్టపరిహారం కంపెనీ నుండి అందే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి..

తొర్రూరు మార్చి 14 ప్రభాతవార్త

పర్యావరణాన్ని, పరిరక్షి ంచుకోవాలని నాంచారి మదూరు సర్పంచ్ బంగారు రమేష్, ఎంజేపీ బీసీ సంక్షేమ బాలుర గురుకుల డిగ్రీ కళాశాల డాక్టర్ ఏరుకొండ హరిప్రసాద్ లు అన్నారు. మండలంలోని నాంచారి మదూరు గ్రామంలో ఎం జె పి బీసీ బాలుర గురుకుల డిగ్రీ



కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) క్యాంపులో భాగంగా మూడో రోజు వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. దానిలో భాగంగా గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్, ప్రిన్సిపాల్ లు మొక్కలు నాటారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ గిరి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూప్లాస్టిక్ వినియోగంతో జలకాలుష్యం ఏర్పడి పర్యావరణం దెబ్బతింటుందన్నారు. ప్రకృతిని పరిరక్షి ంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యార్థులు సేవా భావాన్ని అలవర్చుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చదువుతోపాటు సేవాగుణాన్ని అలవర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకుంటారని, మానవసేవే మాధవ సేవ అని పేర్కొన్నారు. జాతీయ సేవా పథకం క్యాంపులో పాల్గొనడం ద్వారా అందించే సర్టిఫికెట్ భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు ఉత్తమ మానవ వనరులుగా తీర్చిదిద్దడమే ఎన్ఎస్ఎస్ లక్ష ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రేవ్యా నాయక్, అధ్యాపకులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యుడు వేముల శ్రీనివాస్ కు ఘన సన్మానం

ఇనుగుర్తి, మార్చి 14, ప్రభాతవార్త:

గౌడ కులానికి చెందిన ప్రజాప్రతినిధులకు సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. దీనికి ప్రత్యేక అతిధిగా తెలగాణ రాష్ట్ర హైకోర్ట్



లాయర్ నలమాస కృష్ణ గౌడ్ హాజరై ఇటీవల గెలుపొందిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లను సన్మానించారు. అందులో భాగంగానే మేజర్ గ్రామ పంచాయితీ ఇనుగుర్తి వార్డు సభ్యుడు వేముల శ్రీనివాస్ ను గౌడ ప్రతినిధులు శాలువా మరియు మెమొంటోతో ఘనంగా సన్మానించారు. గౌడ జాతి కి వన్నె తెచ్చిన గండు ఐలయ్య ను ఆదర్శంగా తీసుకుని రాజకీయ రంగంలో ముందుకు రాణించాలని, గౌడ సంఘ బలోపేతం కోసం కృషి చేయాలని, ప్రజా సేవలో రాణించి అందరి మన్ననలు పొందాలని ముఖ్య అతిథులు సూచించారు. సన్మానించిన వారిలో ప్రముఖ గాయకుడు మానుకోట ప్రసాద్, జర్నలిస్ట్ నేత చిత్తనూరి శ్రీనివాస్ గౌడ్, గునిగంటి కమలాకర్ గౌడ్, గౌడ నాయకుడు బండి దీపక్ గౌడ్, కౌన్సిలర్ ముత్యం వెంకన్న గౌడ్, తదితర నాయకులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎంపీ కవిత పరామర్శ

ఇనుగుర్తి, మార్చి 14, ప్రభాతవార్త:

ఇనుగుర్తి మండల కేంద్రంలో మాజీ ఎంపీ మాలోత్ కవిత శనివారం నాడు పర్యటించారు. మండల కేంద్రంలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలను పరామర్శించారు. ముందుగా మండల కేంద్రానికి చెందిన పోలీస్ అధికారి కందునూరి నాగయ్య తల్లి, సీనియర్ నాయకులు కందునూరి కొమురయ్య సతీమణి ఉపేంద్ర అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను కలిసి ఆమె చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం చీన్యా తండా గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రేస్ పార్టీ నాయకులు, గిరిజన నేత జాటోత్ దేశ్యా నాయక్ ఇటీవలే విద్యుత్ షాక్ కు గురై మరణించగా వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. సానుభూతి తెలియజేసి, మనోధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చీన్యా తండా సర్పంచ్ జాటోత్ హరిచంద్, అయ్యగారిపల్లి సర్పంచ్ మలిశెట్టి శోభన్, గాడుదుల రాజాలు, ఎం.డీ రహీమ్, దీకొండ యాకలక్షి ్మ, పెండ్లి మహేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.






## 10వ తరగతి మొదటి రోజు పరీక్షలో 3 గైరాజర్

నెల్లికుదురు, మార్చి 14, ప్రభాతవార్త

మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో 1) మోడల్ స్కూల్ 2) ప్రభుత్వఉన్నత పాఠశాలలో మొత్తం కలిపి 357 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నట్లు స్థానిక ఎంఈఓ రాందాస్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో 177 మంది విద్యార్థులకు గాను 1 గైరాజర్ కాగా, ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరిక్షా కేంద్రంలో 180 మందికి గాను178 విద్యార్థులు పరీక్ష రాయగా 2 గైరాజర్ ఐనట్లు తెలిపారు.

## రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులు : సర్పంచ్ పులి వెంకన్న

నెల్లికుదురు, మార్చి 10, ప్రభాత వార్త

మండల కేంద్రం నెల్లికుదురులోని 10వ వార్డులో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆదేశాల మేరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి



రూ.10లక్షల తో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను స్థానిక ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామస్తులతో కలిసి సర్పంచ్ పులి వెంకన్న చేతులమీదుగా సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంచాల వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు బండి యాకయ్య, సమ్మయ్య, కిష్టయ్య, ఆకుల రమాదేవి నరసయ్య, మార్చి ఉపసర్పంచ్ గుండ్లపెల్లి యాకయ్య నాయకులు సలుగు హనుమంతు, గడ్డం అరుణ్ కుమార్, కుమ్మరి కుంట్ల మోనేందర్, వెన్నం సుధాకర్ రెడ్డి, మన్మధ రెడ్డి, ఎండి అప్రోజ్, హెచ్ రవి, పిచ్చయ్య గ్రామపంచాయతీ సిబ్బంది సూదగాని రమేష్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు

ఇనుగుర్తి, మార్చి 14, ప్రభాతవార్త:

ఇనుగుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షుడు, 108 ఉద్యోగి పప్పుల వెంకన్న కుమార్తె రమ్య రాకేష్ ల వివాహ వేడుక శనివారం అత్యంత అట్టహాసంగా, వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి మాజీ ఎంపీ మాలోతు కవిత, మహబూబాబాద్ గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, మాలమహానాడు జాతీయ కార్యదర్శి మన్నె బాబురావు, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ లు ముఖ్య అతిధులు గా పాల్గొని నిండు నూరేళ్ళ సుఖ సంతోషాలతో, పిల్లా పాపలతో భవిష్యత్ ని ఆనందంగా గడపాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటూ ప్రముఖ నాయకులు జేఎంఎం జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్, మానుకోట జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్, అయ్యగారిపల్లి సర్పంచ్ మలిశెట్టి శోభన్, దీకొండ వెంకన్న, పింగిళి శ్రీనివాస్, పప్పుల వెంకన్న (టీచర్), ఎనమాల రాకేష్, పెండ్లి మహేందర్, కారం ప్రశాంత్, అనపర్తి నాగేష్, ఎం.డీ రహీం, గోపందాస్ కృష్ణ, కందునూరి వెంకన్న, బేతమల్ల మనోజ్ తదితరులు ఉన్నారు.



## మంగపేట లో అధికారులతో సమావేశం.

మంగపేట మార్చి 14, ప్రభాతవార్త.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, మండల ప్రజా పరిషత్, మంగపేట కార్యాలయంలో కొండ వెంకయ్య, జిల్లా పంచాయతీ అధికారి, ములుగు మండల ప్రత్యేక అధికారి, మంగపేట మండలం అధ్యక్షతన ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా మండల స్థాయి శిక్షణ సమావేశము నిర్వహించడం జరిగినది. ఈ సమావేశం లో గ్రామ ప్రత్యేక అధికారులు, మంగపేట మండలం తహసీల్దార్ తోట రవీందర్, ఏఇ ఎలక్ట్రిసిటీ కృష్ణారావు, ఆర్ డ బ్ల్యూ ఎస్ యాకన్నా, ఏఈ పి ఆర్ నీహిత్, మండల పంచాయతీ అధికారి గుగులోత్ మహేందర్, సీడీపీఓ ప్రేమలత, మండల పోలీస్ అధికారి టీవీఆర్ సూరి, మండల వ్యవసాయ అధికారి చేరాలు, హాస్టల్ వార్డెన్స్ ఐకేపీ ఏపీఎం, ఐకేపీ సీసీ లు, పంచాయతీ కారదర్శులు, మంగపేట మండలం హాజరు అయినారు. యిట్టి సమావేశం నందు మండలం లోని శాఖల వారీగా వారు చేపట్టుతున్న సంక్షేమ పథకం ప్రజలలోకి ఏలా చేరుతాయో వంటి కార్యక్రమములు గ్రామ లలోనీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు శాఖ అధిపతులు యిట్టి సమావేశం ద్వారా వివరించారు.

## రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్

గూడూరు, మార్చి 14, (ప్రభాతవార్త)

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలోని ఐదవ వార్డులో నూతనంగా చేపట్టిన సిసి రోడ్డు పనులను సర్పంచ్ వాంకుడోతు సునితాకొమ్మాలునాయక్



శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గూడూరు సర్పంచ్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన మూడు మాసాల కాలంలోనే మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్, ఎంపి బలరాంనాయక్‌ల సహకారంతో ఇప్పటి వరకు ఐదు సిసి రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అందులో కొన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రజలకిచ్చిన హామీలను దశలవారీగా అమలు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటికే పట్టణంలో కోతుల బెడద నివారణకు చేపట్టిన చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పత్తెం వెంకన్న, వీర కుమారస్వామిలతో పాటు ఎండి రసూల్, గోనే శోభన్‌బాబు, ఊట్ల రాజేష్, ప్రభాకర్‌రావు, సారంగపాణి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఎస్ఎస్‌సి పరీక్షలు

గూడూరు, మార్చి 14, (ప్రభాతవార్త)

పదవ తరగతి వార్షిక పరీక్షలు మండలంలో శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని వివిధ పాఠశాలల నుండి 508 మంది విద్యార్థులు గూడూరులోని మూడు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాస్తున్నారు.



కాగా తొలిరోజు తెలుగు పరీక్షకు 506 మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు ప్రకటించారు. స్థానికంగా వివిధ యాజమాన్యాల క్రింద నిర్వహిస్తున్న పాఠశాలలతో పాటు దామరవంచ గిరిజన గురుకులం, బ్రాహ్మణపల్లి కస్తూర్బా గురుకులం, మర్రిమిట్టలోని జ్యోతిబాపూలే గురుకులం, మట్వాడ, మచ్చర్ల, తీగలవేణి, అయోధ్యాపురం, పొనుగోడు ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు తరలివచ్చారు. కాగా ఆయా పాఠశాలల నుండి విద్యార్థులను ప్రైవేటు వాహనాల ద్వారా గూడూరులోని పరీక్షా కేంద్రాలకు తరలించారు. ఆయా పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. తొలిరోజు పరీక్షకు హాజరైన తమ పిల్లలకు మనోధైర్యాన్ని కల్పించేందుకు చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు వసతిగృహాలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల సిబ్బంది పరీక్షా కేంద్రాల వద్ద వేచి ఉండడం కనిపించింది. విద్యార్థులు పరీక్షా కేంద్రాల నుండి బయటకు రాగానే వారిని చుట్టుముట్టి పరీక్ష రాసిన తీరు గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకోవడం కనిపించింది.

## బాలవక్త పోటీల్లో బాలిక ప్రతిభ

కేసముద్రం, మార్చి 14, (ప్రభాతవార్త)



జిల్లాస్థాయి బాలవక్త పోటీలలో పాల్గొన్న స్థానిక శ్రీ వివేకవర్ధని పాఠశాల విద్యార్థిని గోవిందు శ్రీవిద్య తన ప్రతిభను ప్రదర్శించి ద్వితీయ బహుమతి సాధించింది. ఈనెల 13న శ్రీ వీరభద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో పాల్గొన్న ఈ బాలిక డిజిటల్ విద్య వరమా..శాపమా అనే అంశంపై అనర్గళంగా ప్రసంగించి బాలవక్త పోటీల్లో ద్వితీయ స్థానానికి ఎంపికై ప్రశంసా పత్రం, షీల్డ్ అందుకుంది. కాగా శనివారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బాలిక శ్రీవిద్యను కరస్పాండెంట్ చిర్రా ఏకాంతం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

కొత్తగూడ మార్చి14 ప్రభాత వార్త :



యాసంగి మొక్కజొన్న పంట పూర్తయిన నేటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్ ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో దళారులు వారికి నచ్చిన ధరలతో గిరిజన, గిరిజనేతర రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. దళారులను అడ్డుకట్ట వేయాలంటే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మార్క్ఫెడ్ అధికారులు వెంటనే స్పందించి మొక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు

ధర్మసాగర్, మార్చి 14 (ప్రభాతవార్త):

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న నర్సరీని గ్రామపంచాయతీ సిబ్బంది శుభ్రపరిచారు. అనంతరం డాక్టర్ బి. అరుణ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందికి ఆరోగ్య పరిరక్షణపై వైద్యులు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ కుమార్, ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి-ఏలియా, గ్రామపంచాయతీ కార్యదర్శి కే. ప్రవీణ్ కుమార్, ఆయుర్వేద డాక్టర్ జగదీష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## పరీక్ష రాసిన ఆనందం... అంతలోనే విశాదం..!

### కుదిపేసిన తల్లిదండ్రుల మరణ వార్త

గూడూరు, మార్చి 14, (ప్రభాతవార్త)

ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలు ప్రారంభమైన తొలిరోజు పరీక్ష రాసిన ఆనందం ఆ బాలికకు ఎంతోసేపు నిలవలేదు. తన తల్లిదండ్రులు ఇక లేరన్న పిడుగులాంటి వార్త ఆ బాలికను హతాశయురాలిని చేసింది. బ్రతుకుదెరువు కోసం పట్నంలో ఉంటున్న ఆమె తల్లిదండ్రులు ఒకేసారి అంతకుముందు రోజు రాత్రే దారుణ హత్యకు గురయ్యారు. ఆ విశయం తెలియని కూతురు ఆనందంగా ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షల తొలిరోజు తెలుగు పరీక్షకు హాజరై బాగా రాసిన ఆనందంతో హుషారుగా పరీక్షా కేంద్రం నుండి బయటకొచ్చింది. ఆ తర్వాత కొన్ని గంటలకే ఈ వార్త తన చెవిన పడడంతో బోరున విలపించింది. అందరి హృదయాలను కలచివేసిన ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని గన్యచక్రుతండా శివారు సూర్యతండాకు చెందిన ధారావత్ సోమ్లా, మంగమ్మ దంపతులు నాలుగేళ్ల క్రితం ఉపాధి కొరకు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు ప్రాంతానికి వెళ్లి అక్కడ ఓ బిల్డర్ దగ్గర పని చేస్తున్నారు. వారికి ఇద్దరు కూతుర్లు కాగా పెద్దకూతురు వివాహం జరిపించారు. చిన్న కూతురు వసంత ఆరేళ్లుగా గూడూరులోని ఎస్సీ బాలికల వసతిగృహంలో ఉంటూ ఇక్కడి ఉన్నత పాఠశాలలో ఈ సంవత్సరం పదవ తరగతి చదువుకుంటున్నది. కాగా ఈనెల 13 రాత్రి సోమ్లా, మంగమ్మ దంపతులు తాము పని చేస్తున్న ప్రాంతంలోనే గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో దారుణ హత్యకు గురయ్యారు. తెల్లవారే సరికే ఈ వార్త మండలంలో దావనలంలా వ్యాపించింది. కాగా శనివారం నుండి ప్రారంభమైన ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరు కానున్న మృతుల కూతురు వసంతకు ఈ విశయం తెలియకుండా జాగ్రత్త పడ్డారు. ఇదేమీ తెలియని వసంత తన తోటి విద్యార్థులతో కలిసి పరీక్ష రాసేందుకు బాలుర హైస్కూల్‌లో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రానికి వెళ్లింది. ఈ లోగా ఈ విశయం తెలుసుకున్న వసతి గృహ హెచ్‌డబ్ల్యూ. రజని తన సిబ్బందితో పరీక్షా కేంద్రం వద్దకు చేరుకొని వసంత తల్లిదండ్రుల మరణవార్త ఎవరి ద్వారా ఆమెకు తెలియకుండా చేసే ప్రయత్నం చేసింది. పరీక్ష రాసి హుషారుగా బయటకొస్తున్న వసంతను వెంటనే వసతిగృహానికి తరలించి అప్పటికీ ఏమీ చెప్పకుండానే ఆ తర్వాత హెచ్‌డబ్ల్యూ. రజని స్వయంగా వసంతను వారి తండాకు తీసుకొని వెళ్లి కుటుంబ సభ్యులకు అప్పగించింది. తన తల్లిదండ్రులను కోల్పోయానన్న విశయం ఆ తర్వాత తెలుసుకున్న వసంత బోరున విలపించింది.

## హామీ ఇచ్చా...అమలు ప్రారంభించా

గూడూరు, మార్చి 14, (ప్రభాతవార్త)

పంచాయతి ఎన్నికల ముందు తాను ఇచ్చిన హామీని అమలు చేయడం ప్రారంభించానని మండలంలోని తాళ్లపాటితండా సర్పంచ్ బానోతు రమేష్‌నాయక్ తెలిపారు. తాను సర్పంచ్‌గా గెలిస్తే గ్రామంలో ఏ ఆడకూతురు వివాహం చేసుకున్నా తన వంతుగా రూ.5 వేలు సాయం చేస్తానని ఇచ్చిన హామీని శనివారం తొలిసారిగా అమలు చేసినట్లు తెలిపారు. తాళ్లపాటితండాకు చెందిన అజ్మీర కళ్యాణ్ కూతురు యమున వివాహం శనివారం జరగగా ఆ వివాహానికి తన సోదరుడు నర్సింహనాయక్‌తో కలిసి హాజరైన రమేష్‌నాయక్ నూతన వధువుకు తన కానుకగా రూ.5016లు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకన్నతో పాటు పలువురు బిఆర్ఎస్‌పార్టీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## అమరజీవి ఓంకార్ శతజయంతి ఉత్సవం

గూడూరు, మార్చి 14, (ప్రభాతవార్త)

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, ఎంసిపిఐ పార్టీ వ్యవస్థాపక నేత, మాజీ ఎమ్మెల్యే, అమరజీవి మద్దికాయల ఓంకార్ శతజయంతి ఉత్సవాలను ఎసిపిఐయు ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ అన్నారు. ఈమేరకు శనివారం గూడూరులో నిర్వహించిన కార్యక్రమంలో శతజయంతి ఉత్సవాల వాల్‌పోస్టర్లను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. శత జయంతి ఉత్సవాలలో భాగంగా చట్ట సభలలో అమరజీవి ఓంకార్ పాత్ర అనే అంశంపై నిర్వహిస్తున్న సభకు ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్దెత్తున తరలిరావాలని కోరారు. తాను ఎమ్మెల్యేగా పని చేసిన రోజుల్లో తన పదవికే వన్నె తెచ్చేలా వ్యవహరించిన ఓంకార్ అసెంబ్లీ టైగర్‌గా పేరు సంపాదించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బందెల వీరస్వామి, కటకం బుచ్చిరామయ్య, గుండగాని సత్తయ్య పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో పది పరీక్షలు ప్రారంభం

**గార్ల,మార్చి14,ప్రభాతవార్త:**



గార్ల మండలంలో 2025-26పదొవ తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైయ్యాయి. మండల పరిధిలో 9జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు, గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల పాటశాలతో కలిసి మొత్తం 11ప్రభుత్వ పాఠశాలలు, 4ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 305మంది విద్యార్థులకు పరీక్షకు హాజరుకానున్నట్లు మండల విద్యాధికారి మాంకిడి వీరభద్రరావు తెలిపారు. మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి రోజు తెలుగు పేపర్‌కు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 145మందికి గాను 145మంది హాజరు కాగా గిరిజన ఆశ్రమ బాలికల పాటశాలలో 160మందిలో ఇద్దరు గైర్హాజరైనట్లు తెలిపారు. ఎస్సై బి.సాయికుమార్ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి 144సెక్షన్ అమలు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకుకుండా చర్యలు చేపట్టారు.

## బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**గార్ల,మార్చి14,ప్రభాతవార్త:**



మండలంలోని పుల్లూరు గ్రామ పంచాయతీలో గ్రామశాఖ అధ్యక్షుడు మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సమావేశంలో రాధ, మురళి, రమేష్, బాలునాయక్, బన్సిలాల్, నర్సింహరావు, బాలాజీ, అమర్‌సింగ్, మోహన్, శ్రీను, వెంకన్న, మల్లికార్జున్, యాకుబ్‌పాషా, వెంకట్, శివాజీ, దేవెందర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కీలుగుర్రం కిస్నాపైసా ఆటతో విద్యార్థుల సందడి

**చిన్నగూడూరు,మార్చి14,ప్రభాతవార్త:**

ప్రస్తుత సమాజంలో సెలవులు దొరికితే ఎక్కువగా విద్యార్థులు మొబైల్ గెమ్స్ ఆడుతూ సమయం గడుపుతున్న దృశ్యాలు మనకు కనిపిస్తున్నాయి. అయితే చిన్నగూడూరు మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులు పల్లెటూరి సాంప్రదాయ ఆటలను గుర్తుచేసేలా కీలుగుర్రం కిస్నా పైసా అనే ఆటను ఆడుతూ సందడి చేయడం ప్రత్యేకంగా కనిపించింది. సెలవు సమయంలో హాస్టల్ ప్రాంగాణంలో విద్యార్థులు రెండు జట్లుగా విడిపోయి ఒక జట్టు సభ్యులు వరుసగా వంగి నిలబడితే మరో జట్టు సభ్యులు వారిమీద గుర్రం ఎక్కినట్లు కూర్చుంటారు. ఈ సమయంలో ఎవరైనా కిందపడినా/ కాలు నేలను తాకినా ఆ జట్టు ఓడిపోయినట్లుగా భావిస్తారు. ప్రస్తుతం మొబైల్ ఫొన్లు, టీవీలు, వీడియో గేమ్స్ ప్రభావంతో ఇటువంటి సాంప్రదాయ ఆటలు కనుమరుగవుతున్నాయి. చిన్నగూడూరు హాస్టల్ విద్యార్థులు ఆడుతున్న క్రీడను చూసి గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సాంప్రదాయ ఆటలు, పిల్లల్లో శారీరక చురుకుదనం, స్నేహబావం పెంచుతాయని పెద్దలు చెబుతున్నారు.



## హలావత్ శంకర్ కుంటుంబానికి ఆర్థికసహాయం

**మహబూబాబాద్ టౌన్,మార్చి14,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ పిఆర్‌టియు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హలావత్ శంకర్ ఇటీవల మరణించగా సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఆదేశాల మేరకు సంఘం క్రియాశీల సభ్యత్వ నిధి నుండి శనివారం శంకర్ కుటుంబ సభ్యులకు రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. మరణించిన సభ్యుల కుటుంబానికి సహాయం చేయడం తమ బాధ్యత అని సంకా బద్రినారాయణ తెలిపారు. శంకర్ మరణం సంఘానికి తీరని లోటని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు భూక్య రామోజి, బోజన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు కాటారం విద్యార్థుల ఎంపిక

### రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ బరిలో చరణ్, శివబాలాజీ

**కాటారం, మార్చి 14, ప్రభాతవార్త**



హైదరాబాద్‌లోని చింతల్ బస్తీలో ఈనెల 13 నుండి 15 వరకు నిర్వహిస్తున్న సీనియర్ మెన్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కాటారం ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఎల్. చరణ్, ఎమ్. శివబాలాజీ రాష్ట్రస్థాయిలో ఆడే అవకాశాన్ని దక్కించుకున్నారు. వీరితో పాటు కరీంనగర్ జిల్లా జట్టు కోచ్‌గా మూల వెంకటేష్ వ్యవహరిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం ప్రకటించింది. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎమ్. వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ బలరాం ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల్లో రాణించడం వల్ల శారీరక దారుఢ్యంతో పాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ కుడిమేత మహేందర్, పీఈటీ మంతెన శ్రీనివాస్ మరియు ఇతర అధ్యాపక బృందం పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## జాదరావుపేటలో వన మహోత్సవ నర్సరీ ప్రారంభం

### గ్రామపంచాయతీలో ఖిప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**కాటారం, మార్చి 14, ప్రభాతవార్త**



99 రోజుల కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవ నర్సరీని ప్రారంభించారు. సర్పంచ్ బండి సువర్ణ రమేష్‌లు, ఉపసర్పంచ్ కోట అశోక్ కొబ్బరి కాయ కొట్టి ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ..నర్సరీ పనులను పగడ్బందీగా చేపట్టాలని, రోజుకు రెండు పూటలు మొక్కలకు నీరు పట్టాలని, గ్రామ ప్రజలకు నాణ్యమైన మొక్కలను అందించాలని సూచించారు. గ్రామంలో ఆక్వాక్షేత్రాలు పెరిగి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, కారొబార్‌లతో సహా గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### కాటారం ఏఎంసీ చైర్మన్ పంతకాని తిర్మల సమ్మయ్య

### ముస్లిం సోదరులకు ఖిఈద్ కా తోఫాఖి కానుకలు

### అందజేసిన ప్రజా ప్రతినిధులు

**కాటారం, మార్చి 14, ప్రభాతవార్త**



కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం మైనారిటీ సంక్షేమానికి కోట్లాది నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య ఇబ్రహీం పెల్లి సర్పంచ్ దబ్బుట సరోజన లు అన్నారు. శనివారం తెలంగాణ ప్రభుత్వం ముస్లిం పవిత్ర రంజాన్ పండగను పురస్కరించుకొని మంజూరు చేసిన ఈద్ కా తోఫా పండగ కానుకలను ఇబ్రహీం పెల్లిలో ముస్లిం కుటుంబాలకు మహిళలకు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడంలో ముందుంటున్నారని, మన ప్రాంతంలో నిరుపేద మైనార్టీల అభివృద్ధి ధ్యేయంగా మంత్రి శ్రీధర్ బాబు ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు . గ్రామ పాలక వర్గం మైనార్టీ నాయకులు దబ్బెట రాజేష్, చాంద్ పాషా, నిజాం, నఇం, వరుణ్ ఖాన్, జనరల్ సెక్రెటరీ కుంభం స్వప్న రెడ్డి, మహాదేవపూర్ మహిళా అధ్యక్షురాలు సత్తెమ్మ, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిదేనేపల్లిలో ముమ్మరంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' పనులు

### నర్సరీని సందర్శించిన సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి

### 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో

### భాగంగా నర్సరీ మొక్కల పరిశీలన

**కాటారం, మార్చి 14, ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా చిదేనేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీని సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి సందర్శించి, మొక్కల పెంపకం మరియు నిర్వహణను పర్యవేక్షి ంచారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీని హరితవనంగా తీర్చిదిద్దడమే లక్ష ్యంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. నర్సరీలో పెంచుతున్న మొక్కల స్థితిగతులను, వర్షాకాలం నాటికి సిద్ధం చేయాల్సిన మొక్కల వివరాలను ఆయన సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేవేందర్ , ఫీల్డ్ అసిస్టెంట్ బందెల స్వామి, బాల్నే ప్రవీణ్, ఓడేటి శ్రావణ్ ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## ఇరాన్ పై అమెరికా యుద్ధం ఆపాలి

మార్చి 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:సామ్రాజ్యవాద అమెరికా యుద్ధోన్మాదంతో ఇరాన్ పై చేస్తున్న దౌర్జన్యకర యుద్ధాన్ని ఆపాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ డిమాండ్ చేసారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో వివిధ సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన శాంతియుత నిరసనలో ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. నరేంద్ర మోడీ విదేశాంగ విధానంలో మార్పులు చేయాలని, దేశంలోని అదానీ, అంబానీ లాంటి కొద్ది మంది మేలు కోసం అమెరికాకు మద్దతు పలికి యుద్ధాలకు పరోక్షంగా మద్దతు పలకడం సరికాదని, బిజెపి ప్రభుత్వ అలీన దేశాల విధానాల వల్ల దేశ ప్రజలకు కలుగుతున్న నష్టాలను దేశంలోనే 140 కోట్ల ప్రజలు గమనిస్తున్నారని, మోడీ విధానాలను మార్చుకోకుంటే రానున్న రోజుల్లో బిజెపికి ప్రజలు బుద్ధి చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విముక్త చిరుతల కచ్చి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతూ ఇరాన్ మీద అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు గత పదిహేను రోజులుగా అన్యాయంగా యుద్ధం చేస్తున్నాయని ఇరాన్ దేశ అధ్యక్షుడు ఖమేనీని హత్యచేసిన ఈ రెండు దేశాలు తమ దౌర్జన్యాన్ని నిసిగ్గుగా సమర్థించుకుంటున్నాయని, ఈ యుద్ధం వల్ల మన దేశంతో సహా ప్రపంచంలోని చాలా దేశాలు చాలా ఇబ్బందులకు గురవుతున్నాయని అన్నారు. యుద్ధం ఆగిపోవాలని ప్రపంచ దేశాలు కోరుతున్నా అమెరికా నియంత పోకడను ఆపడం లేదని, ఇరాన్ దేశంలో అన్యాయంగా వేల మంది మరణిస్తున్నారని, లక్షల కోట్ల సంపద నాశనమవుతుందని, యుద్ధం వల్ల వివిధ దేశాల్లోని పిల్లలు, వృద్ధులు, పేదలు ఇబ్బంది పడుతారన్నని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ యుద్ధం వల్ల గ్యాస్, పెట్రోల్ వంటి నిత్యావసర సరుకులకు కొరత ఏర్పడి సామాన్య ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. భారతదేశ పాలకులు యుద్ధం ప్రభావాలను సరిగా అంచనా వేయలేక పోతున్నారని, అమెరికా,



ఇజ్రాయిల్ దురహంకార యుద్ధం పట్ల నరేంద్ర మోడీ మౌనంగా ఉండడం సరికాదని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి మాట్లాడుతూ ప్రపంచంలోని బలహీన దేశాలపై యుద్ధాలు చేస్తూ ఆయా దేశాల అధ్యక్షులను చంపుతూ, అక్రమంగా కిడ్నాప్ చేస్తూ ప్రపంచ శాంతికి భంగం కలిగిస్తుందని, ప్రపంచ దేశాల మీద ఆధారపడి ఆయుధ వ్యాపారం చేస్తున్న అమెరికా అదే ప్రపంచ దేశాల మీద యుద్ధం చేయడం నీతిమాలిన చర్య అని అన్నారు. యుద్ధం మొదలు పెట్టిన అమెరికా ఆ యుద్ధాన్ని ఎదుర్కోలేక ఎలా ఆపాలో తెలియక తప్పుడు యుద్ధాన్ని కొనసాగిస్తున్నదని, యుద్ధాన్ని ఇరాన్ దీటుగా ఎదుర్కోవడమే కాకుండా యుద్ధ నష్టానికి అమెరికాపై బాధ్యత వహించాలని, భవిషత్ లో ఇలాంటి యుద్ధాలు చేయమని ఒప్పందం చేయాలని డిమాండ్ చేస్తుందని, అమెరికా అక్రమ యుద్ధం నిలిపివేయాలని ప్రపంచ ప్రజాస్వామికవాదులు నిరసనలు తెలుపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు సోమ రామమూర్తి, సాయిని నరేందర్, ఎదునూరి రాజమోళి, తాడిశెట్టి క్రాంతి కుమార్, మంద వీరస్వామి, కన్నం సునీల్, నలిగంటి చంద్రమోళి, జన్ను పద్మ, ప్రభంజన్, గొల్లపల్లి వీరస్వామి, ఐతం నగేష్, అంబాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాల వార్షిక దినోత్సవ వేడుకలు

కాజీపేట్ మండల్ మార్చి14(ప్రభాతవార్త)



సోమిడి కాజీపేటలో ఉన్న తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాల వార్షిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన,పి. ప్రశాంత్ రెడ్డి, కాజీపేట ఎసిపి, తన అద్భుతమైన వ్యక్తిగత వృత్తిపరమైన అనుభవాలతో విద్యార్థులను ప్రోత్సహించారు. 5000 మందికి పైగా విద్యార్థులకు ఉన్నత నాణ్యత గల విద్యను అందించడంలో మరియు 500 మందికి పైగా ఉద్యోగులకు ప్రత్యక్ష ఉపాధిని అందించడంలో అంకితభావంతో ప్రేరణతో చేసిన కృషికి తాళ్ల పద్మావతి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్స్ చైర్మన్ తాళ్ల మల్లెశం ని ఆయఅభినందించారు. ఈ సందర్భంగా ఆయన ఈ వాస్తవాన్ని పునరుద్ఘాటించారు, ప్రతి విద్యార్థికి ఒక కల ఒక నిర్దిష్టమైన స్థానం ఉండాలి, వారి లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలి. భారతదేశం ప్రపంచంలోనే అతి చిన్న దేశం మాత్రమే అని మన దేశాన్ని ప్రపంచంలోనే అత్యంత బలమైన ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి ఈ అరుదైన అవకాశాన్ని మనంఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. ఒక యువ ఇంజనీర్‌గా, విద్యార్థులు సామాజిక సమస్యలకు వినూత్న పరిష్కారాలను సృష్టించడంలో దృష్టి పెట్టాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దలను గౌరవించాలని మన దేశానికి క్రమశిక్షణ కలిగిన పౌరుడిగా ఉండాలని ఆయన మరోసారి యువతను కోరారు. టాలీవుడ్ గాయకుడు, స్వరగ్ కీర్తన్ ప్రదర్శించిన సంగీత ప్రదర్శన కళాశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఈ కార్యక్రమాన్ని ఊపందుకున్నాయి. కళాశాల చైర్మన్ తాళ్ల మల్లెశం, డైరెక్టర్లు డాక్టర్ తల్ల వంశీ చైతన్య, డాక్టర్ వరుణ్ వైష్ణవి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వేలు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ లక్ష్మి ్మ, మహేందర్ రెడ్డి, సిబ్బంది, విద్యార్థులు,తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పటిష్ట బందోబస్తుతోకొనసాగుతున్న పదవ తరగతి వార్షిక పరీక్షలు

కాజిపేట్ మండల్ మార్చి14(ప్రభాతవార్త)

కాజిపేట్ మండలంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. కాజిపేట్ మండలంలోని పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు భారీగా హాజరయ్యారు.కాజిపేట్ మండలంలో మడికొండ ఉట్ని.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎస్(బాలురు)ప్రభుత్వ పాఠశాల పరీక్షా కేంద్రంలో పరీక్షలు సజావుగా సాగేందుకు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరీక్ష ప్రారంభానికి ముందు విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించి అనంతరం పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా స్థానిక సిఐ, పుల్యాల.కిషన్,ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు.అధికారుల పర్యవేక్షణలో విద్యార్థులు పరీక్షలు



రాయడంతో తొలి రోజు పదవ తరగతి పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా ముగిశాయి. పరీక్షల నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించారు.పేపర్ లీకేజీని అరికట్టేందుకు క్యూఆర్ కోడ్ విధానాన్ని అమలు చేశారు.తొలి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగియడంతో,విద్యార్థులు,తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

## చలో హైదరాబాద్ భారీగా తరలిరండి:




**ఆత్మకూరు ప్రభాతవార్త, మార్చి 14:**

దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) మరియు ఎస్సీ, ఎస్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మార్చి 18న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు.శనివారం ఆత్మకూరు మండలం నాగయ్యపల్లి గ్రామంలో డిబిఎఫ్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు కేటాయిస్తున్న బడ్జెట్‌ను ఖర్చు చేయడంలో ప్రభుత్వం నిరక్ష ్యం చూపుతోందని విమర్శించారు. రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీల కోసం కొత్త పథకాలు అమలు కాలేదని అన్నారు.అధికారంలోకి వస్తే దళిత బంధు స్థానంలో అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేసి రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీ ఇప్పటివరకు నెరవేరలేదని పేర్కొన్నారు. ఎస్సీల పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా 18 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని విమర్శించారు.విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని, బడ్జెట్‌లో విద్యా రంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులపై అసెంబ్లీలో చర్చించి శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, నాయకులు మాదాసి రాజు, మాదాసి రవి, గిన్నారపు శ్రీకాంత్, గిన్నారపు బాబు, మాదాసి స్వామి, గిన్నారపు మస్తాన్ తదితరులు

## తప్పు ఆరోపణలు మానుకోవాలి

సర్పంచ్ బూర దేవేంద్ర రాజేందర్

ఆత్మకూరు, ప్రభాతవార్త మార్చి 14

:ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేశామని చేస్తున్న ఆరోపణలు పూర్తిగా తప్పుడు అని, ఇటువంటి ఆరోపణలు చేయడం మానుకోవాలని తిరుమలగిరి గ్రామ సర్పంచ్ బూర దేవేంద్ర రాజేందర్ అన్నారు. శనివారం తిరుమలగిరి గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా పలువురు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గడ్డి రామ, కుమారస్వామి, మోరే సరిత, బాలకృష్ణ, కాలే కళ్యాణి, లింగారావు, తుమ్మనపల్లి రజిత, మనోహర్ రావు తదితరులు మాట్లాడుతూ సర్పంచ్ దంపతులు తమ వద్ద ఎలాంటి డబ్బులు తీసుకోలేదని వివరించారు.సర్పంచ్ దేవేంద్ర రాజేందర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా డబ్బులు జమ చేస్తోందని తెలిపారు. పరకాల



నియోజకవర్గంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధిని ఓర్వలేక కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

ఇందిరమ్మ ఇల్లు బిల్లు కోసం ఎవరికీ డబ్బులు ఇవ్వలేదులబ్ధిదారులు తుమ్మనపల్లి లావ మాకు ఇల్లు మంజూరైనప్పుడు గానీ, బిల్లులు వచ్చినప్పుడు గానీ ఎవరికి ఎలాంటి డబ్బులు ఇవ్వలేదని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చిన బిల్లు నేరుగా తమ బ్యాంకు ఖాతాలోనే జమ అయిందన్నారు.

## జాబ్ క్యాలెండరు ప్రకటించాలి

మిర్యాలగూడ, మార్చి 14 ప్రభాతవార్త

ఈ నెల 16 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండరు ప్రకటించాలని బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ కోరారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చిందని, నేటికీ అమల్లోకి తెలేదు అన్నారు. మార్చి 16 నుంచి జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిరుద్యోగుల పక్షాన ఉద్యోగ నోటిఫికేషన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ని కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలగాని వెంకటేష్ గౌడ్, లవన్ కుమార్, రవి గౌడ్, రాపోలు రాంబాబు, నాగార్జున్, సందీప్, స్వప్న, గాయత్రి, అనూష, అను పల్లవి, శ్వేత, దీప, లక్ష్మి ్మ మేఘన, నాగరాజు, మోన్యనాయక్, రాము, రాజశేఖర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు



## మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కు అవమానం

(పరకాల ప్రభాతవార్త )

పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ ఏకు దివ్య పాలక వర్గ సమావేశంలో అవమానానికి గురయ్యారు.సాక్షాత్తు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పావుశెట్టి సునీల్ సాక్షి గా కుల వివక్షకు గురైనట్లు తెలుస్తోంది.శుక్రవారం మున్సిపల్ పాలక వర్గం సమావేశాన్ని మీడియాకు సమాచారం ఇవ్వకుండా నిర్వహించారు.చైర్ పర్సన్ సునీల్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు.సమావేశంలో జరిగిన ఎజెండా అంశాలను గానీ,ఆమోదించిన తీర్మాణాలను గానీ మీడియా కు గోప్యంగా ఉంచినా సమావేశం జరిగిన తీరు తెన్నులపై ఎంఆర్పిఎస్ నాయకులు ఏకు శంకర్ శనివారం విడుదల చేసిన ప్రకటన చర్చనీయాంశమైంది.శుక్రవారం జరిగిన సభలో దళిత సామాజిక వర్గానికి చెందిన మహిళా ప్రజాప్రతినిధి వైస్ చైర్ పర్సన్ ను వేదికపైకి ఆహ్వానించకుండా,సాధారణ సభ్యుల వరుసలో కూర్చోబెట్టడం మున్సిపల్ ప్రోటోకాల్‌ను తుంగలో తొక్కడమేనని ఏకు శంకర్ మండిపడ్డారు.మున్సిపాలిటీలో రెండో అత్యున్నత పదవిలో ఉన్న వైస్ చైర్మన్‌ను వేదికపైకి పిలవకపోవడం వెనుక కుట్ర దాగి ఉందన్నారు. చైర్మన్ పక్కన కూర్చోవాల్సిన వైస్ చైర్మన్‌ను కింద కూర్చోబెట్టడం అంటే అది కేవలం ప్రోటోకాల్ ఉల్లంఘన మాత్రమే కాదని,దళిత మహిళా నేత పట్ల ప్రదర్శించిన అహంకారం, వివక్షత బుద్ధి అని ఆయన ధ్వజమెత్తారు. అధికారులు కావాలనే దళిత మహిళా వైస్ చైర్ పర్సన్ ను పక్కన పెట్టారా? లేక ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గి ఈ పని చేశారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.నిబంధనలు ఏం చెబుతున్నాయి?మున్సిపల్ చట్టం ప్రకారం సమావేశ వేదికపై చైర్మన్,వైస్ చైర్మన్,కమిషనర్‌లకు కచ్చితంగా స్థానం కల్పించాలి..కానీ పరకాలలో నిబంధనలను గాలికొదిలేసి ప్రజాప్రతినిధిని అవమానపరిచేలా వ్యవహరించడంశోచనీయమని ఏకు శంకర్ పేర్కొన్నారు.పరకాల ఎమ్మెల్యే కుట్రపూరితంగానే దురాహంకారంతో దళిత మహిళ వైస్ చైర్ పర్సన్ ను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం వల్లే ఈ పరాభవం జరిగిందని ఆయన ఆరోపించారు. ప్రోటోకాల్ పాటించని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏకు శంకర్ డిమాండ్ చేశారు. బాధ్యులను సస్పెండ్ చేయాలని, లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో పాటు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.దళిత ప్రజాప్రతినిధులకు ఆత్మగౌరవం దక్కే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు.

## తొలి రోజు ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

శాయంపేట, మార్చి 14,(ప్రభాతవార్త):

మండలంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండలంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షలకు విద్యార్థులు భారీగా హాజరయ్యారు.మండలంలో ఉన్న ఎం.జె.పి (బాలుర) పరీక్షా కేంద్రంలో 184 మంది, గర్ల్స్ హై స్కూల్ కేంద్రంలో 140 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, మొత్తం 324 మంది విద్యార్థులు హాజరయ్యారు.పరీక్షలు సజావుగా సాగేందుకు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరీక్ష ప్రారంభానికి ముందు విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించి అనంతరం కేంద్రాల్లోకి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు



జరగకుండా స్థానిక ఎస్సై జక్కుల పరమేష్ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు.అధికారుల పర్యవేక్షణలో విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడంతో తొలి రోజు పదవ తరగతి పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా ముగిశాయి. పరీక్షల నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించారు.

## మిత్రుడికి స్నేహితుల ఆర్థిక సహాయం

హసన్ పర్తి, మార్చి 14, ప్రభాతవార్త.

హసన్ పర్తి మండలంలోని పెంబర్తి గ్రామంలో పంప్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న మేకల పుల్లయ్య మార్చి 3 తారీకు విధులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు పడిపోయి కాలు విరగ్గొట్టుకోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామ కారోబార్, గ్రామ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ సహకారంతో పుల్లయ్యను నగరంలోని చక్రవర్తి దవాఖాన హన్మకొండలో చేర్పించి చికిత్స ఇప్పించారు. అతని ఆర్థిక పరిస్థితి అంత అంత మాత్రంగానే ఉండడంతో విషయం తెలుసుకున్న పుల్లయ్య పదవ తరగతి మిత్రులు (1989 90 బ్యాచ్) ఉదార భావంతో స్పందించి అతనికి దవాఖాన ఖర్చుల నిమిత్తం పెంబర్తి గ్రామప్రజలు,దాతల సహకారంతో వసూలు చేసిన రూ:35 000/పెంబర్తి గ్రామ సర్పంచ్ తాళ్ళపెల్లి కుమారస్వామి,పంచాయతీ కార్యదర్శి హేమలత గారి చేతులమీదుగా శనివారం పుల్లయ్య స్వగృహాలో ఎస్ ఎస్ సి 198990 బ్యాచ్ కి చెందిన మిత్ర బృందం వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి మాట్లాడుతూ బంధాలన్నీ ఆర్థిక లావాదేవీలతో ముడిపడి ఉన్న ఈ రోజుల్లో, 35 ఏళ్ల క్రితం కలసి చదువుకున్న ఒకే ఒక కారణంతో



మిత్రుడి ఆర్థిక అవసరాన్ని, గుర్తెరిగి అండగా నిలబడిన 1989 90 ఎస్ ఎస్ సి బ్యాచ్ మిత్ర బృందం స్నేహం బంధాన్ని మరోసారి గుర్తు చేశారని కొనియాడాడు. ఈ కార్యక్రమంలో,ఎలుకరాజు సదానందం,దండుగుడం రాజుకుమార్.ఆరెల్లీ వెంకటస్వామి, కె .పరమేశ్వర చారి,మట్టేడ యుగంధర్,కందగట్ల శ్రీనివాస్,మేకల రవీందర్,బాలు.చాతల్ల సదానందం పాల్గొన్నారు.పరిస్థితిని తెలుసుకొని కష్టంలో అండగా నిలబడిన ఎస్ ఎస్ సి198990 మిత్ర బృందానికి, గ్రామ సర్పంచ్, కార్యదర్శి దాతలందరికీ పేరుపేరునా పుల్లయ్య కృతజ్ఞతలు తెలిపాడు.

## ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశం బట్టలు పెట్టిన రాజారపు.స్వామి

కాజీపేట్ మండల్ మార్చి14(ప్రభాతవార్త)

వర్ధన్నపేట శాసనసభ్యులు, కేఆర్.నాగరాజు ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని 44వ డివిజన్ నగరం కడిపికొండలోకొత్తపెల్లి.అరుణ,రాజు నూతన గృహప్రవేశం తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్లు పేదింటి కలలు నెరవేర్చిన రాష్ట్రముఖ్యమంత్రి,అన ముల.రేవంత్ రెడ్డి వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్.నాగరాజు కుధన్యవాదములు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో 44వ డివిజన్ అధ్యక్షులు కాంటెస్ట్ కార్పొరేటర్, రాజారపు.స్వామి కొత్తపెల్లి.అరుణ,రాజు కు వస్త్రాలు సమర్పించి శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ యొక్క కార్యక్రమంలో కాజీపేట మండల అధ్యక్షుడు సారం పెల్లి.శ్రీనివాస్,రెడ్డి,ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ కార్పొరేటర్,తొట్ల.రాజు యాదవ్,పీహెచ్సీ ఎస్ మాజీ వైస్ చైర్మన్ గంగుల.శ్రీనివాస్ రెడ్డి,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్మెట వెంకటరమణ గౌడ, కడిపికొండ గ్రామ అధ్యక్షులు కట్కూరి రమేష్,సీనియర్ నాయకులు నర్మెట వేణుగోపాల్ గౌడ్. జిల్లా వైస్ ప్రెసిడెంట్ నర్మెట సుధాకర్ గౌడ్ బస్కె కృష్ణ45వ డివిజన్ అధ్యక్షులు సట్ల సదానందం గౌడ్ 45వ డివిజన్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ పైడిపాల శ్రీను,ఇందిరమ్మ కమిటీ మెంబర్ బస్కె రవి, స్టూడియో రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ముద్దుబిడ్డ స్కీం ద్వారా ఉచిత ప్రసూతి సేవలు



శాయంపేట, మార్చి 14,(ప్రభాతవార్త)

:శాయంపేట గ్రామ సర్పంచ్ చింతల ఉమా రావిపాల్ ఆధ్వర్యంలో కూరపాటి ట్రస్ట్ ఫౌండేషన్ ద్వారా మహిళలకు ప్రత్యేక సేవలు అందిస్తున్నట్లు సర్పంచ్ ప్రత్యక్ష ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా డా. రమేష్, డా. రాధిక, డా. శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం "ముద్దుబిడ్డ స్కీం" కింద గర్భిణీ మహిళలకు ఉచిత ప్రసూతి (డెలివరీ) సేవలు అందించనున్నట్లు తెలిపారు. అయితే ఓ.పి సేవలు, మెడిసిన్‌కు సంబంధించిన ఖర్చులను గర్భిణీ మహిళలే భరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.ఈ సేవలను ప్రతి శుక్రవారం హనుమకొండలోని కూరపాటి హాస్పిటల్‌లో పొందవచ్చని తెలిపారు. గ్రామంలోని గర్భిణీ మహిళలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్లు కోరారు. అనంతరం గ్రామ సర్పంచ్ చింతల ఉమా రావిపాల్ ను డాక్టర్లు శాలువాతో సత్కరించారు.

## ప్రశాంతంగా పదిపరీక్షలు ప్రారంభంఒకరు మినహా అందరూ హాజరు



పరకాల మార్చి 14 (ప్రభాత వార్త )

పరకాల పట్టణంలో శనివారం ప్రారంభమైన పదోతరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పట్టణంలోని 3 సెంటర్లల్లో 539మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా..ఒకరు మినహా మిగతావారంతా పరీక్షలకు హాజరయ్యారు. ఆయా పాఠశాలల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు ఉపాధ్యాయులు తరలించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144సెక్షన్ కూడా ఏర్పాటుచేసి పరీక్షలు సజావుగా జరుగటానికి పోలీసులు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు పర్యవేక్షణ చేపట్టారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు విద్యాశాఖ అధికారీ రమాదేవి తెలిపారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న సినీ గేయ రచయిత కాసర్ల శ్యామ్



మార్చి 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ఇటీవల ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో తన పాటలతో ప్రేక్షకుల మన్ననలు పొంది జాతీయ సినీ గేయ రచయితగా అవార్డు తీసుకున్న వరంగల్ వాసి కాసర్ల శ్యామ్ భద్రకాళి అమ్మవారిని సందర్శించి పూజలు జరిపారు. ఈ సందర్భంగా కాసర్ల శ్యామ్ మాట్లాడుతూ నా చిన్నతనం నుండి అమ్మ దగ్గరనే ఎక్కువ టైం గడిపే వాడినని, మా మిత్రుడు గందె నవీన్ ఎన్నో పనులు ఉన్నప్పటికీ అమ్మవారి దర్శనం చేసుకోవాలని ఈ రోజు నన్ను తీసుకు వచ్చారని కాసర్ల శ్యామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త తోనుపునూరి వీరన్న, భద్రకాళి దేవస్థానం ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాన్ని బహుకరించారు.